




www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM


## వీసా ఇంటర్వ్యూల నిలిపివేత

**భారతీయ విద్యార్థులు, ఉద్యోగార్థులకు ఇక్కట్లు**

వాషింగ్టన్,ఆగస్ట్27: అమెరికాలో చదువుకోవాలని, ఉద్యోగం చేయాలని లేదా అక్కడే కెరీర్ కొనసాగించాలని భావిస్తున్న భారతీయులకు మరోసారి అనిశ్చితి ఎదురైంది. ప్రపంచవ్యాప్తంగా వీసా అపాయింట్‌మెంట్లను నిలిపివేసి రీషెడ్యూల్ చేయనున్నట్టు అమెరికా తాజాగా ప్రకటించింది. అమెరికా కాన్సులర్ అధికారులకు కొత్త శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ మార్పులు చోటుచేసు కున్నాయి .వీసా దరఖాస్తుదారులను మరింత క్షుణ్ణంగా పరిశీలించడం, ముఖ్యంగా వారు అమెరికా ప్రభుత్వ ప్రజా సంక్షేమ ప్రయోజనాలపై ఆధారపడే అవకాశం ఉందా అనే అంశాన్ని అంచనా వేయడంపై అధికారులకు శిక్షణ ఇస్తున్నట్టు నివేదికలు చెబుతున్నాయి.


FRIDAY 28TH AUGUST 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 163 COST : 3\- KHAMMAM, TELANGANA

శుక్రవారం 28 ఆగస్టు 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక :163 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


# యధావిధిగా లోక్‌సభ నియోజకవర్గాలు

- మరో 25 ఏళ్లపాటు ఇలాగే కొనసాగాలి
- ప్రస్తుత సీట్లకు అనుగుణంగా 33శాతం మహిళా రిజర్వేషన్లు
- ప్రధాని మోడీకి కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే లేఖ
- తక్షణం అఖిలపక్షం ఏర్పాటు చేసి చర్చించాలని డిమాండ్



న్యూఢిల్లీ,ఆగస్ట్27 లోక్‌సభ నియోజకవర్గాలను యధా విధిగా కొనసాగిస్తూ, మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. అలాగే డిలిమిటేషన్‌పై వెంటనే అఖిలపక్షం ఏర్పాటు చేసి, మీరు ఏమనుకుంటున్నారో చర్చించాలని కూడా అన్నారు. నియోజకవర్గాల పునర్విభజనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. ప్రస్తుత లోక్‌సభ స్థానాల సంఖ్య 543 మరో 25 ఏళ్లపాటు ఇలాగే ఉండాలని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో డీలిమిటేషన్‌కు సంబంధించిన సవరించిన బిల్లును మళ్లీ ప్రవేశపెట్టనున్నారనే వార్తల నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. రాష్ట్రాల వారీగా ఉన్న లోక్‌సభ స్థానాల్లోనూ ఎలాంటి మార్పులు చేయొద్దని సూచించారు. డీలిమిటేషన్ దేశ రాజకీయాలపై తీవ్ర ప్రభావం చూపే అత్యంత కీలకమైన విషయమని తెలిపారు. దీనిపై నిర్ణయం తీసుకునే ముందు అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాల అభిప్రాయాలకూ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. 2029 లోక్‌సభ ఎన్నికల నుంచే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఖర్గే డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని వెంటనే అమల్లోకి తెచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. జనాభా నియంత్రణకు కృషి చేసిన రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా రాజ్యాంగపరమైన రక్షణ కల్పించాలని పేర్కొన్నారు. డీలిమిటేషన్‌పై ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా విస్తృత రాజకీయ సంప్రదింపులు జరపాలన్నారు. డీలిమిటేషన్ ప్రతిపాదనలపై చర్చించేందుకు సర్వపక్ష సమావేశం నిర్వహించాలని, రాజకీయ పార్టీలు ప్రతిపాదనలను సమగ్రంగా పరిశీలించేందుకు తగిన సమయం ఇవ్వాలని ఆయన కోరారు. రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు, 2026 ఏప్రిల్ 17వ తేదీన లోక్‌సభలో అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీని సాధించలేక పోయిందని

➢ మిగతా 2వ పేజిలో..



## మీరాలం చెరువుకు మహర్దశ

- పర్యాటక కేంద్రంగా అభివృద్ధి
- ఐకానిక్ సస్పెన్షన్ బ్రిడ్జి నిర్మాణం
- పనులను పరిశీలించిన సిఎం రేవంత్

హైదరాబాద్,ఆగస్ట్27 హైదరాబాద్ నగరంలోని చారిత్రక ప్రాధాన్యం కలిగిన మిర్ ఆలం చెరువుకు తెలంగాణ ప్రభుత్వం సరికొత్త హంగులు అద్దబోతోంది. కుటుంబ సమేతంగా వచ్చి రోజంతా ప్రకృతి అందాలు, జలక్రీడలు , వినోదాన్ని ఆస్వాదించేలా దీనిని అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం మిర్ ఆలం చెరువును అకస్మికంగా పరిశీలించారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సుందరీకరణ పనులు , సస్పెన్షన్ బ్రిడ్జి నిర్మాణ పురోగతిని అధికారులతో సమీక్షించిన సీఎం, పనులన్నింటినీ నిర్ణీత గడువులోగా

➢ మిగతా 2వ పేజిలో..

## ఈశా ఫౌండేషన్‌లో విషాద ఛాయలు

- 80 మంది సంస్థ యాత్రికులు వరదల్లో గల్లంతు
- కన్నీటి పర్యంతం అయిని జగ్గీవాసుదేవ్



చెన్నై,ఆగస్ట్27: ఈశా ఫౌండేషన్‌కు చెందిన 80 మంది యాత్రికులు నేపాల్ వరదల్లో గల్లంతైన నేపథ్యంలో సంస్థలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సద్గురు అనుచరులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. సాధారణంగా నవ్వుతూ కనిపించే సద్గురు జగ్గీ వాసుదేవ్ కూడా దుఃఖాన్ని

➢ మిగతా 2వ పేజిలో..

## ఇవి పథకం కింద ఆటో డ్రైవర్లకు సాయం

**200 కేటాయిస్తూ జివో జారీచేసిన తెలంగాణ**

హైదరాబాద్,ఆగస్ట్27 ఆటో డ్రైవర్లకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఆటోరిక్షా డ్రైవర్లకు ప్రయోజనం కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పెట్రోల్, డీజిల్‌తో నడిచే ఆటోరిక్షాలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేందుకు 'తెలంగాణ ఆటోరిక్షా ఎలక్ట్రిక్ కన్వర్షన్ స్కీమ్-2026'ను అమలు చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే ఈ పథకం అమలుకు సిఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 18,766 పెట్రోల్, డీజిల్

➢ మిగతా 2వ పేజిలో..

## జన్‌ధన్ డిపాజిట్లు రూ.3.17లక్షల కోట్లు

- 59 కోట్లకు పైగా బ్యాంకు ఖాతాలను తెరిచిన ప్రజలు
- వివరాలను వెల్లడించిన కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ,ఆగస్ట్27: దేశవ్యాప్తంగా జన్‌ధన్ ఖాతాల్లో మొత్తం డిపాజిట్లు రూ.3.17లక్షల కోట్లకు చేరాయి. 59 కోట్లకు పైగా బ్యాంకు ఖాతాలను ప్రజలు తెరిచారు. ప్రధాన్ మంత్రి జన్ ధన్ యోజన 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ వివరాలను వెల్లడించింది. ఇది బ్యాంకింగ్, ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి నిదర్శనం అని కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరీ పేర్కొన్నారు. మొత్తం ఖాతాల్లో 78 శాతం గ్రామీణ, నగర ప్రాంతాల్లో ఉండగా.. అందులో 56 శాతం ఖాతాలు మహిళల పేరిటే ఉండటం విశేషం. ఖాతాదారులకు ఇప్పటివరకూ

➢ మిగతా 2వ పేజిలో..



## విద్య,వైద్య రంగాలకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం

- గోపాలపురం పాఠశాలకు నూతన తరగతి గదులు
- మహిళలకు రాఖీ శుభాకాంక్షలు తెలిపిన పొంగులేటి

ఖమ్మం, ఆగస్టు 27: తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్య, వైద్య రంగాల బలోపేతానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం తిరుమలయపాలెం మండలం ఎర్రగడ్డ గ్రామపంచాయతీ పరిధిలోని గోపాలపురం లో రూ.30 లక్షల వ్యయంతో చేపట్టనున్న ప్రాథమిక పాఠశాల తరగతి గదుల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మంత్రి మొక్కలు నాటారు. అనంతరం

➢ మిగతా 2వ పేజిలో..

## ఎఐసిసి పరిధిలో కొండా సురేఖ వ్యవహారం

- అధిష్టానం తీసుకునే నిర్ణయం ఆందరికీ శిరోధార్యం
- కాంగ్రెస్‌లో వ్యక్తిగత కోపాలకు తావు లేదన్న మహేశ్ గౌడ్



నిజామాబాద్,ఆగస్ట్27 మంత్రి కొండా సురేఖ అంశం కాంగ్రెస్ పార్టీలో తీవ్ర దుమారాన్ని రేపుతున్న విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కొండా సురేఖ కూతురు సుస్మిత తీవ్ర వ్యాఖ్యలు చేయడం.. దీనిపై సురేఖకు క్రమశిక్షణ కమిటీ నోటీసులు ఇవ్వగా.. కుమార్తె కామెంట్స్‌కు తనను బాధ్యురాలిని చేయొద్దంటూ మంత్రి వివరణ

➢ మిగతా 2వ పేజిలో..

## బీఆర్ఎస్‌పై అంతర్గత కుట్రలు జరుగుతున్నాయ్

- హరీశ్‌రావు వ్యవహారశైలిపై కవిత తీవ్ర ఆరోపణలు

హైదరాబాద్, ఆగస్టు 27 తెలంగాణ రాజకీయాల్లో సంచలన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. బీఆర్ఎస్‌ను కొందరు నేతలు హస్తగతం చేసుకునేందుకు అంతర్గతంగా ప్రయత్నాలు చేస్తున్నారని, పార్టీ భవిష్యత్ నాయకత్వంపై రహస్య చర్చలు జరుగుతున్నాయని ఆమె పేర్కొన్నారు. బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడుతూ.. కేసీఆర్ వంటి నాయకుడిని పక్కనబెట్టి పార్టీపై పూర్తి నియంత్రణ సాధించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే సమాచారం తనకు అందిందన్నారు. ఇటీవల మెదక్ జిల్లాకు చెందిన కొందరు ఎమ్మెల్యేలతో జరిగిన సమావేశాల్లో పార్టీ

➢ మిగతా 2వ పేజిలో..

# విద్య,వైద్య రంగాలకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం

జరిగిన సభలో మాట్లాడుతూ విద్యా సంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించడమే లక్ష్యమని తెలిపారు.

గత పాలకులు అభివృద్ధి, సంక్షేమాన్ని విస్మరించారని విమర్శించిన మంత్రి, ప్రజల ఆశీర్వాదాలతో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండున్నరేళ్లలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ముఖ్యంగా విద్య, వైద్య రంగాలకు గతంతో పోలిస్తే రెండు నుంచి మూడు రెట్లు అధిక నిధులు కేటాయించినట్లు చెప్పారు. ప్రజలపై ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులను నిర్మిస్తూ, వైద్యులు, సిబ్బందిని నియమిస్తున్నామని వివరించారు. సాంకేతిక విద్య బలోపేతానికి స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. టెక్నికల్ ఎడ్యుకేషన్‌కు ప్రాధాన్యతనిస్తూ యువతకు నైపుణ్య శిక్షణ అందించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి యువతే ప్రధాన శక్తి అని పేర్కొన్నారు.మహిళల ఆర్థిక సాధికారత కోసం స్వయం సహాయక సంఘాలకు గత రెండున్నరేళ్లలో భారీ స్థాయిలో రుణాలు మంజూరు చేసినట్లు చెప్పారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని దశలవారీగా అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన వారంతా ఈ నెల 31లోపు పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కార్యక్రమానికి హాజరైన మహిళలతో పాటు పాలేరు నియోజకవర్గం, రాష్ట్రంలోని ఆడబిడ్డలందరికీ ముందస్తుగా రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌పై అంతర్గత కుట్రలు జరుగుతున్నాయ్

భవిష్యత్ వ్యూహాలు, వారసత్వ రాజకీయాలపై చర్చలు జరిగినట్లు ఆరోపించారు.

**హరీశ్‌రావుపై ఆర్థిక ఆరోపణలు**

హరీశ్‌రావు గతంలో మంత్రిగా ఉన్న సమయంలో కొన్ని ప్రైవేటు సంస్థలతో భారీ స్థాయిలో వ్యాపార సంబంధాలు కొనసాగించారని కవిత ఆరోపించారు. విద్యాసంస్థలు, కార్పొరేట్ ఆసుపత్రులతో జరిగినట్లు చెబుతున్న వ్యాపార వ్యవహారాలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. లండన్‌లో జరిగినట్లు చెబుతున్న కొన్ని సమావేశాల వెనుక ఉన్న అంశాలను కూడా దశలవారీగా ప్రజల ముందుకు తీసుకువస్తామని తెలిపారు.

**రేవంత్ ప్రభుత్వంపై విమర్శలు**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపైనా కవిత తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగడం లేదని ఆరోపించారు. కృష్ణా జలాల పంపిణీ, ఉద్యోగ అవకాశాలు, రాష్ట్రానికి సంబంధించిన సంస్థల్లో నియామకాలు, తెలంగాణకు రావాల్సిన హక్కుల విషయంలో ప్రభుత్వం మరింత దృఢంగా పోరాడాలని సూచించారు.

**బీఆర్ఎస్ తీరుపైనా అసంతృప్తి**

ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ ప్రజా సమస్యలపై ఆశించిన స్థాయిలో పోరాటం చేయడం లేదని కవిత విమర్శించారు. అధికార కాంగ్రెస్‌తో బీఆర్ఎస్ రాజీ పడిందనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో అవినీతి, కుటుంబ పాలన, వారసత్వ రాజకీయాలపై ప్రజల్లో అసంతృప్తి ఏర్పడిందని వ్యాఖ్యానించారు.

**బీసీలకు సామాజిక న్యాయం కావాలి**

బీసీలకు రాజకీయ ప్రాధాన్యం, స్థానికులకు అవకాశాలు కల్పించడంలో ప్రధాన రాజకీయ పార్టీలు విఫలమయ్యాయని కవిత ఆరోపించారు. యువతకు ఉద్యోగాలు, రైతులకు భరోసా, మహిళలకు భద్రత, వెనుకబడిన వర్గాలకు సముచిత అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.

**ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా టీఆర్ఎస్**

తెలంగాణ రక్షణ సేనను ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా బలోపేతం చేయడమే తమ లక్ష్యమని కవిత ప్రకటించారు. అవినీతి రహిత పాలన, పారదర్శకత, జవాబుదారీతనం కోసం తమ పార్టీ పోరాడుతుందని తెలిపారు. తెలంగాణ హక్కుల విషయంలో రాజీపడకుండా ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

# ఎఐసిసి పరిధిలో కొండా సురేఖ వ్యవహారం

ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. తాజాగా, ఈ వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. కొండా సురేఖ ఎపిసోడ్ ఏఐసీసీ పరిధిలో ఉందన్నారు. క్రమశిక్షణ కమిటీ నివేదికను ఏఐసీసీకి పంపించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్‌లో స్వేచ్ఛ ఉందని, అయితే అది క్రమశిక్షణకు లోబడి ఉండాలన్నారు. ఇతర పార్టీలతో పోలిస్తే కాంగ్రెస్‌లోనే స్వేచ్ఛ ఎక్కువన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరిపైనా కోపాలు, కక్షలు ఉండవని.. కొండా మురళి తనతో ఎలాంటి సంప్రదింపులు జరుపలేదని మహేశ్ గౌడ్ స్పష్టం చేశారు. అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా.. స్వాగతిస్తామని చెప్పారు. బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చినంత ప్రాధాన్యం ఏ పార్టీ ఇవ్వలేదన్నారు. ఇకపోతే తెలంగాణకు రావాల్సిన నీటి వాటాలో రాజీ ఉండదని తేల్చిచెప్పారు. తెలంగాణకు ఏ రకంగానూ అన్యాయం జరగకుండా చూసే బాధ్యత ప్రభుత్వానిదని అన్నారు. తనకు సర్ నోటీసు అందిందని.. వివరాలు సమర్పిస్తానని ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# ఇవి పథకం కింద ఆటో డ్రైవర్లకు సాయం

ఆటోలను ఎలక్ట్రిక్ ఆటోలుగా మార్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ఇందుకోసం ఏకంగా రూ.200 కోట్ల బడ్జెట్‌ను కేటాయిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఇంధన ధరలు, వాహన నిర్వహణ ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆటో డ్రైవర్లకు ఈ పథకం కొంత ఉపశమనం కలిగించే అవకాశం ఉంది. ఈ పథకం ద్వారా సంప్రదాయ ఇంధన వాహనాల స్థానంలో ఎలక్ట్రిక్ ఆటోల వినియోగం పెరగనుంది. పెట్రోల్, డీజిల్ కోసం రోజూ అయ్యే ఖర్చుతో పోలిస్తే ఎలక్ట్రిక్ వాహనాల నిర్వహణ వ్యయం తగ్గే అవకాశం ఉండటంతో ఆటో డ్రైవర్లకు దీర్ఘకాలికంగా ప్రయోజనం చేకూరనుంది. రూ.200 కోట్ల నిధులతో 18,766 ఆటోలను ఇవిలుగా మార్చే పక్రియను ప్రభుత్వం ఎలా అమలు చేస్తుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# ఖేలో ఇండియా సంవాద్

- **దేశాభివృద్ధిలో యువత, క్రీడాశక్తి ఎంతో ముఖ్యం**
- **క్రీడాకారులకు ప్రధాని మోడీ శుభాకాంక్షలు**

న్యూఢిల్లీ,ఆగస్ట్27: దేశ యువత, క్రీడాకారులకు ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం నిర్వహించిన ఖేలో ఇండియా సంవాద్ కార్యక్రమంలో ఆయన వర్చువల్‌గా పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న యువ అ÷-లథెట్స్‌తో ప్రధాని మోదీ వర్చువల్‌గా సంభాషించారు. అనంతరం యువతను ఉద్దేశించి ప్రసంగించారు. క్రీడలంటే కేవలం మెడల్స్ కాదని.. యువతలో ఉన్న చైతన్యాన్ని మేల్కొలిపే సాధనాలనీ మోదీ చెప్పుకొచ్చారు. ఆటలు యువశక్తిని వెలికితీస్తాయన్నారు. దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి యువశక్తితో పాటు క్రీడాశక్తి కూడా ఎంతో అవసరమని మోదీ పేర్కొన్నారు. భారత్ ఒలింపిక్స్‌లో తగిన ప్రాతినిథ్యం వహించట్లేదని ప్రధాని విచారం వ్యక్తం చేశారు. దేశం క్రీడలపై ఎక్కువగా ఆసక్తి చూపడంలేదన్నారు. 2012లో ఒలింపిక్స్‌లో పాల్గొన్న భారత్.. 12 ఆటల్లో మాత్రమే మెడల్స్ సాధించిందని తెలిపారు. సర్ఫింగ్ వంటి ఆటల్లో మన క్రీడాకారులు ఎందుకు పాల్గొనడం లేదని ప్రశ్నించారు. దేశంలో ప్రతిభకు లోటు లేదని, మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తలపెట్టిందని తెలిపారు. ముఖ్యంగా 5 నుంచి 15 ఏళ్ల వారిలో టాలెంట్‌ను గుర్తించి ప్రోత్సహించాలన్నారు. వచ్చే ఒలింపిక్స్‌లో భారత్ చెప్పుకోదగ్గ స్థాయిలో పథకాలను సాధించాలని ఆయన కోరారు. ఇందుకోసం ప్రభుత్వం.. క్రీడాకారులు, అలథెట్లకు సహాయ సహకారాలు అందిస్తుందని ప్రధాని హామి ఇచ్చారు. డిసెంబర్‌లో జరిగే 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్'కు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ సందర్భంగా హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ పోటీలను నిర్వహించనున్నారు.

# యథావిధిగా లోక్‌సభ నియోజకవర్గాలు

పేర్కొన్నారు. అటువంటి విధానాన్ని మళ్లీ పునరావృతం చేయవద్దని కోరారు. 2029 లోక్‌సభ ఎన్నికల నుంచే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని స్పష్టం చేశారు. ప్రస్తుతమున్న 543 లోక్‌సభ స్థానాల సంఖ్యను పెంచే ఎలాంటి నిర్ణయానికైనా కాంగ్రెస్, విపక్ష కూటమి మద్దతు ఇవ్వబోదని ఖర్గే తేల్చి చెప్పారు. లోక్‌సభ స్థానాలను పెంచేందుకు కేంద్రం ప్రయత్ని స్తోందని, ఇది కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమేనని ఆరోపించారు. మహిళలకు చట్టసభల్లో కల్పించే 33 శాతం రిజర్వేషన్లను డీలిమిటేషన్ పక్రియతో ముడిపెట్టడాన్ని ఖర్గే తప్పుపట్టారు. ఈ అంశంపై తాను గతంలో జులై 16న కూడా లేఖ రాశానని, కానీ ప్రభుత్వం నుంచి ఎలాంటి సానుకూల స్పందన రాకపోవడంతో తాజా పరిణామాల నేపథ్యంలో మోదీకి మళ్లీ లేఖ రాయాల్సి వచ్చిందని ఖర్గే పేర్కొన్నారు.

# మీరాలం చెరువుకు మహర్దశ

పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. చెరువుపై నిర్మిస్తున్న ఐకానిక్ సస్పెన్షన్ బ్రిడ్జి పనులు శరవేగంగా సాగుతున్నాయి. లక్ష్యంగా పెట్టుకున్న 544 పైల్స్‌లో 273 (50.18 శాతం) పైల్స్ పూర్తి కాగా, 62 పైల్ క్యాప్స్‌లో 28 (45.16 శాతం) పనులు పూర్తయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు. చెరువు పునరుజ్జీవనం, చెరువు పరిసర ప్రాంతాలు , ఐలాండ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యంగా చెరువులోకి ఎలాంటి మురుగు నీరు చేరకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని, వర్షపు నీరు మూసీ నదిలోకి సాఫీగా వెళ్లేలా నాలాలను విస్తరించి నీటి నాణ్యతను పెంచాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. యువతతో పాటు కుటుంబాలను ఆకట్టుకునేలా మిర్ ఆలం చెరువులో బోటింగ్, వాటర్ స్పోర్ట్స్, అడ్వెంచర్ కార్యకలాపాలను అందుబాటులోకి తేనున్నారు. పర్యావరణ భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా చెరువు చుట్టూ ఫుడ్‌కోర్టులు, పచ్చని పార్కులు, చిన్నారుల కోసం ప్రత్యేక ఆట స్థలాలు , వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు కానున్నాయి. అంతేకాకుండా, చెరువులో ఉన్న ఐలాండ్లను ప్రకృతి ఆధారిత విశ్రాంతి కేంద్రాలుగా, టెంట్లు వేసుకునే గ్లాంపింగ్ స్పాట్లుగా , డెస్టినేషన్ వెడ్డింగ్స్, ఈవెంట్లకు అనుకూలమైన వేదికలుగా రూపుదిద్దనున్నారు. ఈ నాణ్యమైన సౌకర్యాల కోసం పిపిపి విధానంలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించి స్థానికులకు ఉపాధి కల్పిస్తారు. సమీపంలోనే ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కుతో మిర్ ఆలం ట్యాంక్ అభివృద్ధిని సమగ్రంగా అనుసంధానించాలని సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశర చేశారు. దీనివల్ల జూ పార్క్ సందర్శనకు వచ్చే పర్యాటకులు ఒకే పర్యటనలో చెరువు అందాలు, జలక్రీడలు , కుటుంబ వినోదాన్ని పొందగలుగుతారు. విమానాశ్రయానికి సమీపంలో ఉండే ఈ చారిత్రక ప్రాంతం అభివృద్ధి చెందితే, హైదరాబాద్ నగరవాసులతో పాటు దేశ, విదేశీ పర్యాటకులకు మిర్ ఆలం ట్యాంక్ ఒక ప్రధాన పర్యాటక గమ్యస్థానంగా మారనుంది

# జన్‌ధన్ డిపాజిట్లు రూ.3.17లక్షల కోట్లు

41.29 కోట్లకు పైగా రూపే డెబిట్ కార్డులు జారీ చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఖాతాల ద్వారా ఉచిత ప్రమాదబీమా, పెన్షన్ సదుపాయం కల్పిస్తున్నారు. కనీస మొత్తం లేకుండానే రూ.10 వేల వరకు ఓవర్‌డ్రాఫ్ట్ సౌకర్యం, ముద్రా రుణాలు అందిస్తున్నారు. జన్ ధన్-ఆధార్- మొబైల్ అనుసంధానం ద్వారా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకే జమ అవుతున్నాయి. 2014 ఆగస్టు 28న ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుపేద భారతీయులకు సైతం బ్యాంకు ఖాతా సౌకర్యం కల్పించడానికి ప్రధానమంత్రి జన్‌ధన్ పథకాన్ని ప్రారంభించారు. దేశంలో ప్రతి కుటుంబానికి ఒక్క బ్యాంకు ఖాతా అయినా ఉండేటట్లు చూడడం ఈ పథకం ప్రధాన లక్ష్యం. ఈ ఖాతాల వల్ల ప్రజలు భద్రంగా డబ్బు పొదుపు చేసుకోవడం, బ్యాంకు రుణాలు పొందడం సులువు అవుతుంది. జన్‌ధన్ ఖాతాలను కనీస నిల్వ లేకుండానే నిర్వహించుకోవచ్చు.. కానీ చెక్కు సౌకర్యం కావాలంటే మాత్రం ఖాతాలో కనీస బ్యాలన్స్ తప్పనిసరి నిబంధన విధించారు.

# గణేష్ ఉత్సవాలను పర్యావరణహితంగా నిర్వహించాలి

**హైదరాబాద్‌లో లక్ష మట్టి విగ్రహాలు ఉచితం**

హైదరాబాద్, ఆగస్టు 27 గణేష్ ఉత్సవాలను పర్యావరణహితంగా నిర్వహించాలని జీహెచ్ఎంసీ పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా ఈ ఏడాది మొత్తం లక్ష మట్టి వినాయక విగ్రహాలను.. నగరవ్యాప్తంగా ఉచితంగా అందజేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. నిమజ్జనం కారణంగా నీటి వనరుల్లో కాలుష్యాన్ని తగ్గించడమే లక్ష్యం.

# ఈశా ఫౌండేషన్‌లో విషాద ఛాయలు

అణుచుకోలేక పోయారు. కైలాశ్ యాత్ర అనంతరం ఈశా ఫౌండేషన్ యాత్రికులు టిబెట్‌లోని గ్యిరాంగ్ ఇమిగ్రేషన్ సెంటర్ వద్ద ఉన్న సమయంలో వరద ముంచెత్తినట్టు తెలుస్తోంది. టిబెట్‌లో జరిగిందని చెబుతూ సద్గురు కన్నీటిపర్యంతమయ్యారు. గురువారం అక్కడికి వెళదామనుకున్నా కుదరలేదని చెప్పారు. గల్లంతైన వారి గురించి ఇప్పటివరకూ తమకు అధికారికంగా ఎలాంటి సమాచారం అందలేదని అన్నారు. పరిస్థితి చాలా దారుణంగా కనిపిస్తోందని భావోద్వేగానికి లోనయ్యారు. గ్యిరాంగ్ ఇమిగ్రేషన్ సెంటర్‌లో ఈశా యాత్రికుల బృందం ఉన్న సమయంలో ఆ ప్రాంతాన్ని వరద ముంచెత్తిందని చెప్పారు. తాము ఇమిగ్రేషన్ సెంటర్‌కు వచ్చినట్టు ఈశా గ్రూప్ లీడర్ ప్రవీణ్ నుంచి తనకు ఉదయం 9.05 గంటలకు మెసేజ్ వచ్చిందని సద్గురు చెప్పారు. ఆ తరువాత 9.14కు ఆ భవన సముదాయాన్ని వరద ముంచెత్తిందని అన్నారు. గ్రూప్ లీడర్ ప్రవీణ్‌తో ఈశా ఫౌండేషన్ రెండు దశాబ్దాలకు పైగా అనుబంధం ఉందని చెబుతూ కన్నీటిపర్యంత మయ్యారు. కొన్ని క్షణాలకు తేరుకున్న ఆయన మళ్లీ మాట్లాడుతూ ప్రవీణ్ వద్ద ఉన్న నేపాల్ ఫోన్ నెంబర్ ఆ రోజంతా యాక్టివ్‌గా లేదని చెప్పారు. 'ఆయన దాటి వచ్చి ఉంటే నేపాల్ ఫోన్ యాక్టివ్ అయ్యి ఉండేది. కానీ అలా జరగలేదు. అంటే, గ్రూప్ మొత్తం ఇమిగ్రేషన్ సెంటర్‌లోనే ఉండి ఉంటుంది' అని తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. తాను మరికొంత మందితో కలిసి అక్కడికి వెళ్లేందుకు భారత్, చైనాల అనుమతుల కోసం ప్రయత్నిస్తున్నామని చెప్పారు. టిబెట్‌లో మంచుచరియలు విరిగిపడటంతో అక్కడి నదిలో పోటెత్తిన వరద దిగువ ఉన్న నేపాల్‌లో జలప్రయళం సృష్టించినట్టు తెలుస్తోంది. ఈ ఘటనలో 170 మంది మరణించగా, 1500 మంది గల్లంతయ్యారు. ఈ ఘటనలో గల్లంతైన భారతీయుల్లో 100 మంది ఆచూకీ తెలిసినట్టు సమాచారం.

# 'ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**అర్హులైన ప్రతి ఓటరు తమ పేరు పరిశీలించుకోవాలి**

**-కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్**

నిజాంసాగర్, ఆగస్టు 27 : కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం నిజాంసాగర్ మండల కేంద్రంలోని బంజేపల్లి గ్రామపంచాయతీలో గురువారం నిర్వహించిన గ్రామసభలో కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ పాల్గొన్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ తదుపరి ప్రక్రియపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితాలో ప్రతి అర్హుడి పేరు ఉండేలా, అనర్హుల పేర్లు తొలగించేలా చేపడుతున్న ప్రక్రియలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఏలే మల్లికార్జున్ పిలుపునిచ్చారు. ముసాయిదా ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలని, పేరు లేకపోయినా లేదా ఓటరు జాబితాలో ఏవైనా తప్పులు ఉన్నా సంబంధిత బీఎల్ఓ, ఎఈఆర్ఓ, ఈఆర్ఓ అధికారులను సంప్రదించి అవసరమైన దరఖాస్తులు, క్లెయిమ్‌లు, అభ్యంతరాలు సమర్పించుకోవాలని సూచించారు. ఫారం 6 ద్వారా కొత్త ఓటరుగా నమోదు, ఫారం 7 ద్వారా మరణించిన లేదా డూప్లికేట్ ఓటర్లపై అభ్యంతరాలు, ఫారం 8 ద్వారా మొబైల్ నంబర్, చిరునామా తదితర వివరాల సవరణలు చేసుకునే అవకాశం ఉందని ప్రజలకు వివరించారు. సర్ ప్రక్రియలో భాగంగా సెప్టెంబర్ 16వ తేదీ వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు స్వీకరించే ప్రక్రియ కొనసాగుతుందని, అనంతరం అక్టోబర్ 19న తుది ఓటరు జాబితా ప్రచురించనున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అలాగే ఎస్ఐఆర్ హియరింగ్ సమయంలో బీఎల్ఏలు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, గ్రామ సర్పంచ్‌లు, గ్రామ సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, మండల సీనియర్ నాయకులు అందుబాటులో ఉండి ప్రజలకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు.

# ఘనంగా మాచారెడ్డి పీఏసిఎస్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

**- రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం**

**-ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్**

కామారెడ్డి, ఆగస్టు 27 మాచారెడ్డి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా నూతన ఛైర్మన్‌గా నౌసిలాల్ నాయక్ తోపాటు పాలకవర్గ సభ్యులు పమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ.రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రైతు బాగుంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, రైతులకు అవసరమైన రుణాలు, విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ సేవలు సకాలంలో అందించడంలో పీఎసిఎస్‌లు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తూ పలు కీలక కార్యక్రమాలను అమలు చేస్తోందని షబ్బీర్ అలీ తెలిపారు. రైతు భరోసా, పంట రుణమాఫీ, ఉచిత విద్యుత్, సాగునీటి వనరుల అభివృద్ధి, రైతు బీమా వంటి కార్యక్రమాలతో పాటు వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మాచారెడ్డి పీఎసిఎస్ నూతన చైర్మన్ నౌసిలాల్ నాయక్‌కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపిన షబ్బీర్ అలీ రైతులు పాలకవర్గంపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని, రాజకీయాలకు అతీతంగా ప్రతి రైతుకు సమానంగా సేవలు అందించాలని సూచించారు. సంఘంను ఆర్థికంగా బలోపేతం చేస్తూ రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు నూతన పాలకవర్గం సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాచారెడ్డి మాజీ ఎంపీపీ సురేష్ నర్సింగరావు, కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, మాచారెడ్డి సర్పంచ్ సంతోష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బాలరాజు, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రెడ్డి నాయక్, భిక్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, తిప్పాపూర్ సొసైటీ చైర్మన్ భీంరెడ్డి, కామారెడ్డి సొసైటీ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, చుక్కాపూర్ లక్ష్మీనర్సింహ ఆలయ చైర్మన్ కమలాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, కౌన్సిలర్ మోతిలాల్, డీసీసీ ఉపాధ్యక్షులు గంప ప్రసాద్, కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్, మాజీ సొసైటీ చైర్మన్లు పూల్ చంద్, స్వామిగౌడ్, రాజమౌళి, సత్యనారాయణ, బాలరాజుగౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజిరెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు, మహిళలు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మెనూర్ గ్రామంలో ఓటరు లిస్టు పై గ్రామ సభ నిర్వహణ

- సర్ --2026 ఓటరు జాబితాపై ప్రజలకు అవగాహన



మద్నూర్ / ఆగస్టు 27 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలో సర్ --2026 ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా గ్రామ సభను గురువారం గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అశోక్ పటేల్, పంచాయతీ కార్యదర్శి హరీష్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామ సభ ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి మద్నూర్ డిప్యూటీ తహసీల్దార్ శివ రామ కృష్ణ ఆధ్వర్యంలో సర్ --2026లో భాగంగా నమోదు చేసిన ఓటరు జాబితా వివరాలను గ్రామ సభ వేదికగా ప్రజలకు తెలియజేశారు. గ్రామస్తులు తమ పేర్లు, కుటుంబ సభ్యుల పేర్లు, ఇతర ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు.

### మార్పులు, చేర్పులు ఉంటే తెలియజేయాలి

ఓటరు జాబితాలో పేర్లు తప్పుగా నమోదై ఉన్నా, పేర్లలో మార్పులు అవసరమైనా, కొత్తగా అర్హత పొందిన వారు ఓటరుగా నమోదు కావాల్సి ఉన్నా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. జాబితాలో మార్పులు, చేర్పులు లేదా అభ్యంతరాలు ఉంటే పంచాయతీ ద్వారా తెలియజేయాలని సూచించారు.నూతన పెన్షన్ నమోదుపై వివరాలు గ్రామ సభలో నూతన పెన్షన్ నమోదు వివరాలను కూడా ప్రజలకు తెలియజేశారు. అర్హత కలిగిన వారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

### ప్రజల సందేహాలకు పంచాయతీ ద్వారా అవగాహన

సర్ --2026 ఓటరు జాబితా, ఓటరు నమోదు, మార్పులు--చేర్పులు, పెన్షన్ నమోదు తదితర అంశాలపై గ్రామస్తులకు ఎలాంటి సందేహాలు ఉన్నా గ్రామ పంచాయతీ ద్వారా అవసరమైన అవగాహన కల్పిస్తామని సర్పంచ్ అశోక్ పటేల్ తెలిపారు.ప్రజలు గ్రామ సభను సద్వినియోగం చేసుకొని తమ ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని, అవసరమైన సవరణలు ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ సిబ్బంది, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణపైఅవగాహన పెంచుకోవాలి



జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ )ఆగస్టు 27: పర్యావరణ పరిరక్షణపై ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు మరింత అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని వెల్ది మోడల్ స్కూల్ ఎకో క్లబ్ ఇన్చార్జీ ఉపాధ్యాయుడు కందగట్ల గణేష్ అన్నారు. మం డలంలోని వెల్ది మోడల్ స్కూల్లో గురువారం పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఎకో క్లబ్ ఇన్చార్జీ ఉపాధ్యాయుడు కందగట్ల గణేష్ 'మిషన్' లైఫ్' ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మిషన్ లైఫ్ లోని ఏడు ముఖ్య సూత్రాల పాధాన్యతను విద్యార్థులకు వివరించారు. సమాజంలోని ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగస్వాములై తమ వంతు బాధ్యతను నిర్వర్తించాల్సిన అవశ్యకత గురించి తెలిపారు. కార్యక్రమంలో వెల్ది మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్. ఉపాధ్యాయులు జయశ్రీ, శ్రీధర్, కట్ట రాజు, తుమ్మ రవి. సౌజన్యప్రియ, పార్వతి, షహానా సుల్తానా, దారం శ్రీను, వసంత మాధురి, మాలతి, శశికుమారి, లలిత, అమనగంటి బాలరాజు, రేణుక, వెనిల్, ఇల్లందుల రాజు, మారపాక రాజయ్య, గుగులోతు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# సీపీకి రాఖీ కట్టిన మాతృశక్తి దుర్గావాహిని మహిళలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: రాఖీ పౌర్ణమి సందర్భంగా మాతృశక్తి దుర్గావాహిని ఆధ్వర్యంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూకు, కమిషనరేట్ పోలీస్ సిబ్బందికి మహిళలు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా రాఖీ పండుగను నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది ప్రజల భద్రత కోసం అందిస్తున్న సేవలను అభినందించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మహిళా విభాగం జిల్లా ఉపాధ్యక్షురాలు ఆరెల్లి మమత, మాతృశక్తి సంయోజక భవాని, సహ సంయోజక శ్రీజ, కోట తిరుమల, వీణ, లలిత తదితర మహిళలు పాల్గొన్నారు.

# బాలికల సంరక్షణ తో బంగారు భవిష్యత్తు

- మహిళా సాధికారత కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ దయా అరుణ.

పెద్దపల్లి జిల్లా / సుల్తానాబాద్,/ ఆగస్టు 27 / అక్షరం న్యూస్,

బాలికల రక్షణ, విద్య, సాధికారతే సమాజ అభివృద్ధికి పునాది అని జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ దయ అరుణ అన్నారు. బేటీ బచావో -- బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా గురువారం సుల్తానాబాద్ పట్టణం లోని ఓల్డ్ ఏజ్ హోమ్, వికలాంగుల పాఠశాల, చిల్డ్రన్స్ హోమ్‌తో పాటు పలు సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలల్లో రాఖీ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా దయా అరుణ మాట్లాడుతూ రక్షాబంధన్ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి, పరస్పర రక్షణకు ప్రతీకగా నిలిచే పవిత్రమైన పండుగని,రాఖీ కట్టడం ద్వారా కేవలం అన్నాచెల్లెళ్ల బంధాన్ని మాత్రమే కాకుండా, సమాజంలో మహిళలు, బాలికల పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలనే సందేశాన్ని కూడా చాటవచ్చన్నారు.బాలికలను భారంగా కాకుండా బాధ్యతగా, భవిష్యత్తు తరాల నిర్మాణ కర్తలుగా చూడాలని ఆమె సూచించారు. ప్రతి బాలికకు సమాన విద్యావకాశాలు కల్పించి, చిన్న వయసులో వివాహాలు జరగకుండా అడ్డుకోవడంతో పాటు, బాలికలపై హింస, వివక్ష, బాల కార్మికత్వం వంటి సమస్యలను నిర్మూలించేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం, ఆర్థిక సాధికారత కోసం అనేక పథకాలు, కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని దయా అరుణ వివరించారు. బేటీ బచావో -- బేటీ పడావో ద్వారా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆద్వర్యం లో బాలికల పట్ల సమాజ దృక్పథంలో మార్పు తీసుకురావడంతో పాటు వారి విద్య, సాధికారతకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.బాలికలు పాఠశాల విద్యను మధ్యలోనే నిలిపివేయకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఉన్నత విద్య వరకు చదివించాలని సూచించారు. ఆడపిల్ల చదువుకుంటే ఒక కుటుంబం మాత్రమే కాకుండా మొత్తం సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అలాగే బాలికలు, మహిళలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్యా అవకాశాలు, రక్షణ వ్యవస్థలు, మహిళా సాధికారత కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. బాలికలకు తమ హక్కులు, ప్రభుత్వ సహాయ పథకాల గురించి అవగాహన ఉండటం ఎంతో అవసరమన్నారు."బాలికను కాపాడుదాం.. బాలికను చదివిద్దాం.. బాలిక ఎదుగుదలకు బాటలు వేద్దాం. విద్యతోనే బాలిక ఆత్మవిశ్వాసాన్ని పెంచి, స్వయం సమృద్ధి సాధించేలా చేయాలి" అని దయా అరుణ పిలుపునిచ్చారు.రాఖీ వేడుకల్లో భాగంగా చిన్నారులు, విద్యార్థినులు పరస్పరం రాఖీలు కట్టుకుని ఆనందాన్ని పంచుకున్నారు. పండుగ సందర్భంగా ప్రేమ, ఆప్యాయత, బాధ్యత, సమానత్వం వంటి విలువలను పిల్లలకు వివరించారు. బాలికల సంరక్షణ, విద్య, భద్రతపై అవగాహన కల్పిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భరోసా కోఆర్డినేటర్ ఆశ్రిత, కేడర్ ఎన్జీవో ఆఫీసర్ సతీష్, ఓల్డ్ ఏజ్ హోమ్ కోఆర్డినేటర్ నరేడ్ల స్వామి తో పాటు సిబ్బంది, విద్యార్థులు, చిన్నారులు,తదితరులు పాల్గొన్నారు.



# సర్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేసేందుకు విస్తృత కార్యక్రమాలు చేపట్టిన తహసీల్దార్ ముజీబ్




మద్నూర్ / ఆగస్టు 27 ( అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మండలంలోని నిర్వహిస్తున్నటువంటి సర్ ప్రక్రియ సక్రమంగా నిర్వహించే విధంగా తహసీల్దార్ ముజీబ్ పలు గ్రామ సభలకు హాజరు కావడం జరిగింది.

సర్ పై గ్రామ సభలు - నోటీసులపై విచారణ

ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ - సర్ లో భాగంగా మద్నూర్ మండల పరిధిలోని 24 గ్రామాలలో గ్రామ సభలు విజయవంతంగా నిర్వహించినట్లు ఆయన గురువారం వెల్లడించారు.ఈ గ్రామ సభల్లో డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను చదివి వినిపించడంతో పాటు, మరణించినవారు, నివాసం మారినవారు, డబుల్ ఎంట్రీలు, గైర్హాజరైన ఓటర్ల వివరాలపై ప్రజల నుంచి అభ్యంతరాలను సేకరించినట్లు తెలిపారు.సర్ ప్రక్రియలో గుర్తించిన తప్పులకు సంబంధించి సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేయడం జరిగింది. వాటిపై ఈ రోజు అనగా గురువారం పెద్ద తడ్గూర్ మరియు సుల్తాన్ పేట్ గ్రామాలలో విచారణ నిర్వహించినట్లు తహసీల్దార్ పేర్కొన్నారు.ఈ విచారణ కార్యక్రమాన్ని అసిస్టెంట్ ఎన్నికల నమోదు అధికారి మరియు తహసీల్దార్ ఎం.డి. ముజీబ్ గారి సమక్షంలో చేపట్టారు. ఈ సందర్భంగా నోటీసులు అందుకున్న ఓటర్ల వాంగ్మూలాలను పరిశీలించి, తగిన ఆధారాలతో సవరణలు చేసే ప్రక్రియను చేపట్టారు.సరైన ఓటర్ జాబితా కోసం ప్రజలు గ్రామాలలో నిర్వహించే విచారణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని, ఏవైనా అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తహసీల్దార్ ఎం.డి. ముజీబ్ గారు కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు , గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సూపర్ వైజర్లు , రెవెన్యూ సిబ్బంది బి. యల్. ఓ. లు పాల్గొన్నారు.

# వార్డు సభలో ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరణ




జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: ఓటర్ల జాబితాలో తమ పేర్లు, వివరాలను పరిశీలించుకునే అవకాశం కల్పిస్తూ 29వ డివిజన్ లింగాపూర్ కార్పొరేటర్ కార్యాలయంలో గురువారం వార్డు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఓటర్ల జాబితాను పరిశీలించి, పేర్లు, వివరాల్లో ఉన్న తప్పులు, అభ్యంతరాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.పేర్ల మార్పులు, వివరాల సవరణలకు సంబంధించి కొంతమందికి ఇప్పటికే నోటీసులు వచ్చినట్లు కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని తెలిపారు. సంబంధిత వారికి త్వరలో నోటీసులు అందజేసి, నిబంధనల ప్రకారం ఓటర్ల జాబితాలో అవసరమైన సవరణలు చేపడతామని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా ప్రజలు తమ వివరాలను పరిశీలించుకుని, ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ఆమె సూచించారు.

# మల్లేపల్లి లక్ష్మయ్యకు పుట్టిన గడ్డపై 'నల్ల వజ్రం' పురస్కారం



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ బుద్ధవనం ప్రాజెక్టు ప్రత్యేక అధికారి మల్లెపల్లి లక్ష్మయ్యకు 'నల్ల వజ్రం' పురస్కారం లభించింది. తారా ఆర్ట్స్ అకాడమీ గౌరవ సలహాదారులు, ఇప్టా జాతీయ సమితి సభ్యులు కే. స్వామి గురువారం గోదావరిఖని పవర్‌హౌస్ కాలనీలో లక్ష్మయ్య దంపతులకు పురస్కారాన్ని అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా కే. స్వామి మాట్లాడుతూ జనగామలోని మధ్యతరగతి సింగరేణి కార్మిక కుటుంబంలో జన్మించిన లక్ష్మయ్య జర్నలిస్టుగా, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ బుద్ధవనం ప్రాజెక్టు ప్రత్యేక అధికారిగా సేవలందిస్తుండటం గోదావరిఖనితో పాటు కోల్‌బెల్ట్ ప్రాంతానికే గర్వకారణమన్నారు. గోదావరిఖనికి చెందిన అంతర్జాతీయ కళాకారుడు, హైదరాబాద్ కేంద్రంగా కొనసాగుతున్న తారా ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు సంకె రాజేష్, పురస్కార ఎంపిక కమిటీ సభ్యులు లక్ష్మయ్య ప్రతిభను గుర్తించి 'నల్ల వజ్రం' పురస్కారానికి ఎంపిక చేశారని తెలిపారు. పురస్కార ప్రదానోత్సవానికి లక్ష్మయ్య బుద్ధవనం పనుల్లో నిమగ్నమై హాజరు కాలేకపోవడంతో గురువారం ఆయనకు అందజేసినట్లు చెప్పారు.పురస్కార గ్రహీత లక్ష్మయ్య మాట్లాడుతూ ఇప్పటివరకు ఎన్నో పురస్కారాలు అందుకున్నప్పటికీ తాను పుట్టిన గడ్డపై ఈ పురస్కారం అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తనను పురస్కారానికి ఎంపిక చేసిన ఎంపిక కమిటీ సభ్యులకు, పురస్కారాన్ని అందజేసిన కే. స్వామికి, తారా ఆర్ట్స్ అకాడమీ నిర్వాహకులు సంకె రాజేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో పురస్కార ఎంపిక కమిటీ సభ్యులు మేజిక్ రాజా, చంద్రపాల్, సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం నాయకులు పులి మోహన్, రాధ, టీబీజీకేఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు మాదాసి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని పారిశుధ్యంగా చేపిస్తున్న సర్పంచ్ యునుస్ పటేల్



మద్నూర్ / ఆగస్టు 27 ( అక్షరం న్యూస్ - కామారెడ్డి )

డోంగ్లీ మండలం ఏనుబురా గ్రామంలో సర్పంచ్ యునుస్ పటేల్ గ్రామం పారిశుధ్యంగా ఉండే విధంగా కార్యాచరణ చేపట్టడం జరిగింది. గురువారం రోజున పంచాయతీ కార్మికుల సహాకారం తో మురికి కాలువలు, వాటిలో కుర్కోపోయిన చెత్త చేదరాన్ని బయటకు తీసివేయించారు. ప్రధాన రోడ్లు శుభ్రంగా ఏర్పడే విధంగా పరి శుభ్రత ఏర్పార్చారు. వ్యర్థ మొక్కలను తీసి ఎనబురా గ్రామం పారిశుధ్యంగా ఏర్పడే విధంగా పంచాయతి ద్వారా కార్యాచరణ చేపట్టడం జరిగింది. వర్ష కాలం మూలంగా నీటి నిలువ ఉండకుండా, గ్రామ ప్రజలు వ్యాధిన పడకుండా మురికి కాలువలు శుభ్ర పర్చడం జరిగింది. ప్రతి ఒక్కరు తమ ఇంటి చుట్టూ పరిసరాలలో చిన్న చిన్న మొక్కలు, పూల మొక్కలు నాటి ఇంటి ఆవరణం ఒక తోట, ఉద్యహన వన మాల లాగా ఏర్పడే విధంగా మొక్కలు నాటాలి కోరారు. ఇంటి చుట్టూ మొక్కలు నాటడం మూలంగా ప్రకృతి ఆహ్లాదకరంగా ఉంటదాని తెలిపారు. ప్రతి ఒక్కరు ఇంటి చుట్టూ మొక్కలు నాటి పర్యావరాన్ని కాపాడి స్వచ్ఛమైన ప్రకృతిని ఆస్వాదించాలని కోరారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ యునుస్ పటేల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆఫ్సర్, తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 8 9న మంచిర్యాలలో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
: మంచిర్యాల జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 8, 9 తేదీల్లో నిర్వహించనున్న అఖిల భారత రైతు--కూలీ సంఘం 9వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం రామగుండం మండలం మల్కాపూర్ గ్రామంలో గోడప్రతులను విడుదల చేశారు. సంఘం పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర నాయకులు మేరుగు చంద్రయ్య, జిల్లా అధ్యక్షుడు గుండేటి మల్లేశం మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు పంటలకు మద్దతు ధర కల్పించాల్సి ఉండగా, కేంద్ర ప్రభుత్వం వివిధ దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకోవడం వల్ల దేశీయ రైతులకు నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడిందన్నారు. పంటలకు సరైన ధరలు లభించక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా రైతులు, వ్యవసాయ కార్మికులు, ఉపాధి కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై మహాసభల్లో సమగ్రంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం రైతులను చైతన్యపరిచి పోరాటాలకు సమాయత్తం చేయనున్నట్లు పేర్కొన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, ఉపాధి కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు గుండు రాజయ్య, ఐ. రాజేశం, రైతులు గుండు రవి, సన్నీ, పెసరి భూమయ్య, బరిగెల శ్రీను, ఊరుకొండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిషప్ పొలిమేర జయరావు పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు



హనుమకొండ/ధర్మసాగర్/ ఆగస్టు 27/ అక్షరం న్యూస్:
మహా ఘన రెవ. బిషప్ జయరావు పొలిమేర 61వ పుట్టినరోజు సందర్భంగా ధర్మసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. పొలిమేర ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ... బిషప్ జయరావు పొలిమేర పుట్టినరోజును పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. పుట్టినరోజు వేడుకలను సామాజిక సేవతో జరుపుకోవడం ద్వారా సమాజానికి మంచి సందేశాన్ని అందించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగారపు అజయ్, పొలుమారి బాలస్వామి, పొలుమారి చిరంజీవి, బొడ్డు శాంతిసాగర్, బొడ్డు ప్రభుదేవ్, గోపాల్, ప్రఫుల్ కుమార్, వెంకటేష్, ఆవుల కుమారస్వామి, బొడ్డు ప్రసాద్ కుమార్, బొడ్డు క్రాంతి రాణదేవ్, గబ్బేట సందీప్, కలకోటి మురళీకృష్ణ, పొలుమారి విజయ్, మేఘనాధ్, మధుకర్, మార్టిన్, కనకం అక్షయ్ కుమార్, కొట్టె విజయ్ భాస్కర్, మాచర్ల శ్రీను, బొక్క ప్రేమ్ కుమార్, బొడ్డు రాజు, బొడ్డు బన్నీ, మేకల బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## సీపీ అంబర్ కిషోర్ ఝాకు రాఖీ కట్టిన కందుల సంధ్యారాణి



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
రాఖీ పౌర్ణమి సందర్భంగా రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝాకు బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి గురువారం రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. సీపీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో అన్నా--చెల్లెలు, అక్కా--తమ్ముళ్ల మధ్య ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా రాఖీ కట్టారు.ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ సమాజంలో సోదరభావం, పరస్పర గౌరవం, ప్రేమానురాగాలు మరింత బలపడాలని ఆకాంక్షించారు. మహిళల భద్రతలో పోలీసుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.కార్యక్రమంలో లక్ష్మీనగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ, జక్కుల పద్మ, సిలారపు కళ్యాణ్, తిరుపతి, అరవింద్, సంతోష్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాఖీ కట్టిన చేతులతోనే.. చెట్టుకూ బంధం కట్టాలి!





జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
నీడనిచ్చి, ప్రాణవాయువును అందించి, పండ్లు--కాయలు--ఆకులు అందించే చెట్లు కూడా మన జీవితంలో విడదీయలేని భాగస్వాములే అంటూ స్వచ్ఛంద సంస్థల ఐక్య వేదిక ఆధ్వర్యంలో గురువారం ముందస్తు రాఖీ పండుగతో పాటు 'వృక్ష బంధన్' కార్యక్రమాన్ని ఎన్ టి పి సి ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా చెట్లకు రాఖీలు కట్టి వాటి సంరక్షణకు ప్రతిజ్ఞ చేశారు. రాఖీ కట్టడం కేవలం తోబుట్టువులపై ప్రేమను చాటడమే కాకుండా..
ప్రకృతితో మనకున్న అనుబంధాన్ని గుర్తుచేసేలా ఉండాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. "ఒక చెట్టును నాటి.. ఒక సోదరుడిలా కాపాడండి. రేపు అదే చెట్టు మనల్ని సోదరుడిలా కాపాడుతుంది" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దాన్ని చెట్టుగా పెంచే బాధ్యత తీసుకోవాలని సూచించారు. చెట్టు పెరిగితే నీడ, పండ్లు, కలప మాత్రమే కాదు.. మనిషి మనుగడకు అత్యవసరమైన స్వచ్ఛమైన గాలిని అందిస్తుందని తెలిపారు. తోబుట్టువుల బంధాన్ని కాపాడినట్టే.. చెట్లను కాపాడితే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించగలమన్నారు. కార్యక్రమంలో ఐక్య వేదిక అధ్యక్షుడు ఐతే శివకుమార్, ఉపాధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ, కోశాధికారి కంకటి రవి గౌడ్, కార్యదర్శి గాధం సరితలక్ష్మి, సంయుక్త కార్యదర్శులు కొండు రమాదేవి, కంపెల సుశీల, మధుశ్రీ తదితరులు పాల్గొన్నారు. రాఖీ బంధం మనుషుల మధ్య ప్రేమను పెంచితే.. వృక్ష బంధం మనిషికి--ప్రకృతికి అనుబంధాన్ని పెంచుతుంది. ఈ రాఖీకి ఒక మొక్క నాటి.. జీవితాంతం దాన్ని సోదరుడిలా కాపాడుదాం.

# అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడాలి...





- **రామగుండం ఎమ్మెల్యే**

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
: అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ సూచించారు. గురువారం అంతర్గాం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు.ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ రెండో దశలో భాగంగా అధికారులు, బూత్ స్థాయి అధికారులు చేపడుతున్న ఓటరు వివరాల పరిశీలనకు ప్రజలు సహకరించాలని కోరారు. ఓటరు జాబితాలో పేరు లేని అర్హులు తమ పేర్లను నమోదు చేసుకోవడంతో పాటు, వివరాల్లో తప్పులు ఉంటే సరిచేసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తామని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మన ఓటు హక్కును కాపాడుకోవడం మన బాధ్యత.. వార్డు సభలో మేయర్




జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
మన ఓటు - మన హక్కు , మన హక్కుని కాపాడుకోవడం మన భాధ్యతని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. సర్ ప్రక్రియ లో భాగంగా గురువారం వివిధ డివిజన్లలో నిర్వహించిన వార్డు సభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 47 వ డివిజన్ చంద్రబాబు కాలనీలో నిర్వహించిన వార్డు సభలో ఆయన మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో 2,13,990 ఓట్లు ఉంటే, ముసాయిదా ఓటరు జాబితాలో 1,83,233 ఓటర్ల పేర్లు మాత్రమే ప్రచురితమయ్యాయని దాదాపు 30 వేల ఓట్లు గల్లంతయ్యాయని అన్నారు. నో మ్యాపింగ్ కింద 5,500 మందికి, అనామలీస్ కింద అంటే పేర్లలో అక్షర దోషాలకు సంబంధించి 49,034 మందికి, అంతా కలిపి దాదాపు 55 వేల మంది ఓటర్లకు నోటీసులు జారీ అయ్యాయని అన్నారు. ఈ నోటీసులకు ఆధారంగా అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించి ఓటు కాపాడుకోవాలని అన్నారు. అలాగే సెప్టెంబర్ 16, 2026 నారికి 18 సంవత్సరాలు నిండిన వారు ఫారం - 6 ఇచ్చి కొత్త ఓటర్ గా నమోదు చేసుకోవాలని అన్నారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఫారం - 7 , ఇతర వివరాలలో తప్పులు ఉంటే ఫారం - 8 పూర్తి చేసి ఇవ్వాలని కోరారు. ఏవైనా సందేహాలు ఉంటే బి ఎల్ ఓ లను ,వార్డు అధికారులను సంప్రదించాలని అన్నారు. స్పందించకుంటే తనకు సమాచారం ఇవ్వాలని అన్నారు. అర్హత ఉన్న ఏ ఒక్క ఓటు కూడా తప్పి పోకుండా పకడ్బందీగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు.అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ మాట్లాడుతూ సర్ నోటీసులను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయవద్దని కోరారు. నోటీసులు అందిన ప్రతి ఒక్కరు, అందులో పేర్కొన్న తేదీ మరియు సమయానికి విచారణాధికారి (హియరింగ్ ఆఫీసర్) ముందుకు హాజరుకావాలని అన్నారు. ఈ సభలో స్థానిక కార్పొరేటర్ దాసరి సాంబమూర్తి , రామగుండం మండల తహశీల్దార్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.




## అధిక వడ్డీలకు రుణాలు ఇచ్చే వడ్డీ వ్యాపారులను, ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగులను మోసం చేసేవారిని ఉపేక్షించేది లేదు

- **జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్.**





భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఆగస్టు 27 / అక్షరం న్యూస్ -:
ప్రజల ఆర్థిక పరిస్థితులను ఆసరాగా చేసుకుని అధిక వడ్డీలకు రుణాలు ఇచ్చి, అనంతరం అధిక మొత్తాలను వసూలు చేస్తూ ఇబ్బందులకు గురిచేసే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ హెచ్చరించారుఅధిక వడ్డీలకు రుణాలు ఇచ్చి, రుణాలు చెల్లించలేని పరిస్థితుల్లో ప్రజలను బెదిరించడం, వేధింపులకు గురిచేయడం వంటి చర్యలకు పాల్పడే వ్యక్తులపై పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపారు.ప్రజలు తమ ఆర్థిక అవసరాల కోసం ప్రైవేట్ వ్యక్తుల వద్ద రుణాలు తీసుకునే విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రుణం తీసుకునే ముందు వడ్డీ, తిరిగి చెల్లింపు విధానం తదితర వివరాలను పూర్తిగా తెలుసుకోవాలని తెలిపారు.అదేవిధంగా ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగ యువతను ప్రలోభాలకు గురిచేసి, వారి నుంచి డబ్బులు వసూలు చేసే మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి ముందస్తుగా డబ్బులు వసూలు చేసే వ్యక్తుల మాటలు నమ్మవద్దని, ఉద్యోగాల కోసం ఎటువంటి ముందస్తు చెల్లింపులు చేయవద్దని తెలిపారు. ఉద్యోగాలకు సంబంధించిన వివరాలను సంబంధిత సంస్థల అధికారిక మార్గాల ద్వారా నిర్ధారించుకోవాలని సూచించారు.ఉద్యోగాలు, ఇతర ఆర్థిక ప్రయోజనాల పేరుతో వచ్చే అనుమానాస్పద ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, సోషల్ మీడియా ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఓటిపిలు, పాస్‌వర్డ్‌లు వంటి వ్యక్తిగత, ఆర్థిక సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు.అక్రమంగా అధిక వడ్డీలు వసూలు చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తు, ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగులను మోసం చేస్తున్న వ్యక్తుల గురించి సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా పోలీసు అధికారులకు తెలియజేయాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మోసపూరిత కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

0

## ముస్తాబాద్ మండల కాంగ్రెస్ నూతన కమిటీ నియామకం

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -27(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా టీపీసీసీ ఆదేశాల మేరకు నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. మండల ఉపాధ్యక్షులుగా యారటి కరుణాకర్, యాగండ్ల మల్లేష్ , జనరల్ సెక్రటరీ గా సారగొండ రామిరెడ్డి, మామిండ్ల ఆంజనేయులు, జంగా రాజు, చెరుకు ఎల్లం,సెక్రటరీ లు గా 6 గురు అదేవిధంగా ఎక్స్యూటివ్ మెంబర్స్ గా 9 మంది ని మొత్తం 21 మంది మండల కమిటీ సభ్యులు నియమించారు. ఈ నూతన కమిటీకి సంబంధించిన నియామక పత్రాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గజ్జెల రాజు కు అందజేశారు. ఈ సందర్భంగా గజ్జెల రాజు మాట్లాడుతు పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుంది అన్నారు. పార్టీ జెండా, ఎజెండా లను ముందుకు తీసుకు వెళుతు పార్టీ బలోపేతానికి కలిసి కట్టుగా కృషి చేద్దాం అన్నారు. నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు ఈ కమిటీకి సహకరించిన జిల్లా అధ్యక్షులు సంగీతము శ్రీనివాస్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గజ్జల రాజు లకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు


The following names are appointed as MUSTABAD MANDAL Committee

| Sl.No. | Name | Position |
|---|---|---|
| 01 | YARATI KARUNAKAR | Vice president |
| 02 | YAGANDLA MALLESH | Vice president |
| 03 | SARAGONDA RAMREDDY | General Secretary |
| 04 | JANGA RAJU | General Secretary |
| 05 | CHERUKU ELLAM | General Secretary |
| 06 | MAMINDLA ANJANEYULU | General Secretary |
| 07 | GUGGILLA SRILATHA | Secretary |
| 08 | GANGADHARI RAMESH | Secretary |
| 09 | ARUTLA MAHENDAR REDDY | Secretary |
| 10 | SADIMELA SHANKAR | Secretary |
| 11 | ANAMENI RAJU | Secretary |
| 12 | YENUGANTI KARUNAKAR | Secretary |
| 13 | VONNAJIPETA HARISH | Executive Member |
| 14 | POTHARAM SWAPNA | Executive Member |
| 15 | MACHA KONDAIAH | Executive Member |
| 16 | BHUKYA MAHESH | Executive Member |
| 17 | MERUGU SRINIVAS | Executive Member |
| 18 | KOPPU BHAGYA | Executive Member |
| 19 | BOOLI YADAMA | Executive Member |
| 20 | MUKA SHANKARAIHA | Executive Member |
| 21 | PALUPU SUGUNA | Executive Member |

RAJANNA SIRCILLA DISTRICT CONGRESS COMMITTEE RAJANNA SIRCILLA

SANGEETHAM SRINIVA
President

## ముస్తాబాద్ లో ఎస్జీఎఫ్ గేమ్స్ నిర్వహణపై సమీక్ష సమావేశం



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -27(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండల వనరుల కార్యాలయం లో మండల స్థాయి ఎస్జీఎఫ్ గేమ్స్ నిర్వహణపై పీడీ, పీఈటీలతో మండల విద్యాధికారి అంబటి రవీందర్ సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ ప్రవేట్ పాఠశాల చెందిన విద్యార్థులకు నిర్వహించే మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల నిర్వహణ తేదీలపై నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారుసెప్టెంబర్ 1న అండర్ 14, అండర్ 17, బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు, 2న అండర్ 14 అండర్ 17 బాలురకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. 3న బాలికలకు, బాలురకు అథ్లెటిక్స్ పోటీలు అన్ని విభాగాల వారికి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు మండల ఎస్జీఎఫ్ కన్వీనర్ బీ అనిల్ గౌడ్ , ను సంప్రదించాలని సూచించారు ఈ సమావేశం లో వివిధ పాఠశాల ల వ్యాయామ ఉపాధ్యాయులు పరశురాములు, శ్రీనివాస్, రాజశేఖర్, శ్యాం సుందర్,, గోపి, ఆశిష్, రాజేందర్ లు పాల్గొన్నారు

## చెట్లకు రాఖీ.. ప్రకృతికి రక్షణ..

- రాఖీ బంధంతో వృక్ష రక్షణకు సంకల్పం



సూర్యాపేట/నేరేడుచర్ల, ఆగస్టు 27: అక్షరం న్యూస్

నేరేడుచర్లలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకుని పాఠశాల ఎకో క్లబ్, యువ నాయకులు, వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థినుల ఆధ్వర్యంలో వృక్షాబంధన్ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వృక్షాలకు రాఖీలు కట్టి ప్రకృతి పరిరక్షణపై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి మానవాళికి ఆత్మబంధువని, వృక్షాలు మనకు ప్రాణాధారమైన బంధువులని పేర్కొన్నారు. భూమాత రక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ రాఖీ పర్వదిన వేడుకలు పాఠశాల విద్యార్థుల్లో సోదరభావాన్ని పెంపొందించడంతో పాటు ప్రకృతి పట్ల బాధ్యతను పెంచుతాయని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# నేరాల అదుపు.. ప్రమాదాల నివారణే లక్ష్యం



సూర్యాపేట/కోదాడ, ఆగస్టు 27: అక్షరం న్యూస్

ప్రజల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తూ నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. గురువారం కోదాడ డివిజన్ డీఎస్పీ కార్యాలయం, కోదాడ పట్టణ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీలో భాగంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది కవాతును పరిశీలించిన ఎస్పీ.. కార్యాలయాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ప్రజల భద్రత కోసం పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని సమర్థవంతమైన పోలీసింగ్ నిర్వహించాలని సూచించారు.

### ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి

ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో డ్రంకన్ డ్రైవ్, అమలు చర్యల రిజిస్టర్లను పరిశీలించారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, 'ఆపరేషన్ రోప్'ను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. మద్యం మత్తులో వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. యువత డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని, ట్రాఫిక్ ఉల్లంఘనలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ ప్రత్యేక తనిఖీ కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. రహదారులపై వాహనాలు చెడిపోతే వెంటనే డయల్ 112కు సమాచారం అందించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని వాహనదారులకు సూచించారు.

### రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖలతో సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ సూచించారు. రహదారుల వెంట ఉన్న గ్రామాల ప్రజలు, హోటళ్లు, టీ దుకాణాలు, ఇతర వ్యాపార సంస్థల నిర్వాహకులకు అవగాహన కల్పించి భద్రతా చర్యలు పాటించేలా చూడాలన్నారు. అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని, హైవే పెట్రోలింగ్‌ను నిరంతరం కొనసాగించాలని ఆదేశించారు. అక్రమ పార్కింగ్‌పై కఠినంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

### సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరం

డీఎస్పీ కార్యాలయంలో వివిధ రిజిస్టర్లను పరిశీలించిన ఎస్పీ.. వరకట్న హత్యలు, ఆత్మహత్యలు, తీవ్రమైన మోసాలు, అట్రాసిటీ, మైనర్లపై వేధింపుల కేసుల పురోగతిని సమీక్షించారు. డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ సిబ్బంది పనితీరును మెరుగుపరచాలని డీఎస్పీకి సూచించారు. సైబర్ మోసాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. అత్యాశతో ఆన్‌లైన్ పెట్టుబడుల పేరుతో సైబర్ నేరగాళ్ల మోసాలకు గురికాకుండా యువతను అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రత్యేక చర్యలతో కోదాడ డివిజన్ పరిధిలో సైబర్ నేరాలను నియంత్రించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో కోదాడ డివిజన్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు శివశంకర్, చరమందరాజు, రామకృష్ణారెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, ఎస్ఐలు నవీన్, మోహన్, స్టోర్ ఆర్ఎస్ఐ అఖిల్, డీసీఆర్బీ సిబ్బంది అంజన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సీసీ సందీప్, సాంకేతిక కానిస్టేబుల్ అబెద్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పాత పీహెచ్‌సీ స్థలంలో సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలి





సూర్యాపేట/నేరేడుచర్ల, ఆగస్టు 27: అక్షరం న్యూస్

నేరేడుచర్లలో ప్రజలకు వైద్య సేవలు మరింత అందుబాటులోకి తీసుకురావడానికి పాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థలంలో సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు, వైద్య సిబ్బంది కోరారు. ఈ మేరకు మున్సిపల్ ఛైర్మన్ కొనతం వెంకట్ రెడ్డి, వైస్ ఛైర్మన్ నూకల సందీప్ రెడ్డి, కమిషనర్ నాగరాజు, స్థానిక కౌన్సిలర్లకు వినతిపత్రం అందజేశారు. గతంలో నేరేడుచర్ల గ్రామపంచాయతీగా ఉన్న సమయంలో జడ్‌పీహెచ్‌ఎస్ పాఠశాల భవనంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొనసాగింది. భవనం పాతది కావడంతో 2001లో జనిగబాయి ప్రాంతంలో నూతన పీహెచ్‌సీ భవనం ఏర్పాటు చేశారు. అనంతరం పాత పీహెచ్‌సీ స్థలం మున్సిపాలిటీ పరిధిలోకి వచ్చింది. ప్రస్తుతం ఆ స్థలాన్ని జడ్‌పీహెచ్‌ఎస్ పాఠశాల క్రీడా మైదానంగా వినియోగిస్తోంది. స్థలంలో కొంత భాగంలో నీటి ట్యాంకు కూడా ఏర్పాటు చేశారు. ప్రస్తుతం నేరేడుచర్ల సబ్ సెంటర్‌ను ప్రాథమిక పాఠశాలలోని ఒక గదిలో తాత్కాలికంగా నిర్వహిస్తున్నారు. పాఠశాలకు కంప్యూటర్లు రావడంతో ఆ గది అవసరం ఏర్పడిందని, ఖాళీ చేయాలని పాఠశాల సిబ్బంది కోరుతున్నట్లు తెలిపారు. దీంతో వైద్య సిబ్బంది వైద్య శిబిరాలు నిర్వహించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొన్ని సందర్భాల్లో రహదారిపైనే శిబిరాలు నిర్వహించాల్సి వస్తోందని పేర్కొన్నారు. స్థానిక కౌన్సిలర్ ఇంజమూరి శ్రీకాంత్ మాట్లాడుతూ పాత పీహెచ్‌సీ స్థలాన్ని సబ్ సెంటర్ ఏర్పాటుకు త్వరగా కేటాయించి, అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. సబ్ సెంటర్ అందుబాటులోకి వస్తే విద్యానగర్ పరిసర ప్రాంత ప్రజలకు వైద్య సేవలు సులభంగా అందుతాయని అన్నారు. విద్యానగర్ ప్రాంత పెద్దలు కొనతం అప్పిరెడ్డి, కొణతం ప్రతాపరెడ్డి, రంగారెడ్డి, తాళ్ల నర్సిరెడ్డి, పులజాల పుష్పలత, గజ్జల కోటేశ్వరరావు, సోమయ్య, లింగయ్య తదితరులు సబ్ సెంటర్‌ను త్వరగా ఏర్పాటు చేయాలని కోరారు. వైద్యాధికారి డా. పి. నాగిని, ఎంఎల్‌హెచ్‌పీ జి. విద్య, ఆరోగ్య సహాయకులు జి.ఎం. నరసయ్య, జి. సునీత, ఆశా కార్యకర్తలు ఎన్. యశోద, వై. మంజుల, వి. గురువమ్మ, కె. రాజ్యం, కె. విజయనిర్మల, ఇ. సునీత తదితరులు సబ్ సెంటర్‌కు శాశ్వత భవనం ఏర్పాటు చేయాలని కోరారు.



## పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయుల ధర్నా...



సూర్యాపేట/నేరేడుచర్ల, ఆగస్టు 27: అక్షరం న్యూస్

పెండింగ్‌లో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సంఘం పిలుపు మేరకు సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాకు నేరేడుచర్ల నుంచి ఉపాధ్యాయులు తరలివెళ్లారు. దశలవారీ పోరాటంలో భాగంగా నిర్వహించిన ఈ ధర్నాకు బయలుదేరిన వాహనాలను జిల్లా ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్. అనిల్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రెండో వేతన సవరణను వెంటనే అమలు చేయాలని, ఆరు కరువు భత్యాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విరాళాల ఆధారిత పింఛను విధానాన్ని రద్దు చేసి పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ప్రతి నెల పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను రూ. 2 వేల కోట్ల నుంచి రూ. 3 వేల కోట్లకు పెంచి చెల్లించాలని డిమాండ్ చేశారు. 25వ ప్రభుత్వ ఉత్తర్వును సవరించి ప్రతి తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలని, నూతన ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాయ సంఘం నాయకులు ఆర్. శ్రీనయ్య, ఎన్. నరసింహారావు, సిహెచ్. వెంకటేశ్వరరావు, కె. వెంకటేశ్వరరావు, కె. అన్నపూర్ణ, వి. నాగవాణి, ఆర్. మానస, పి. వెంకటేశ్వర్లు, టి. రాఘవరెడ్డి, వి. శ్రీనివాసరావు, ఎ. అశోక్ కుమార్, కె. గురవయ్య, కె.ఆర్. శ్యామ్ సుందర్ రావు, కె. ఎల్లయ్య, ఎన్. గోపి, బి. అక్కయ్య బాబు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి యాజమాన్యానికి తొత్తుగా గుర్తింపు సంఘం




మంచిర్యాల జిల్లా/ మందమర్రి,ఆగస్టు 27/అక్షరం న్యూస్ -:

సింగరేణి యాజమాన్యానికి తొత్తుగా వ్యవహరిస్తూ కార్మికుల హక్కుల సాధనలో గుర్తింపు సంఘం పూర్తిగా విఫలం అయ్యిందని ఎచ్.ఎం.ఎస్ ఏరియా ఉపాధ్యక్షులు సిద్ధం శెట్టి సాజన్ పేర్కొన్నారు. గురువారం మందమర్రి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు..గత కొన్ని నెలలుగా సింగరేణిలో మెడికల్ బోర్డు నిర్వహణ లేక అనేక మంది కార్మిక వారసులు ఎదురు చూస్తున్నారని అన్నారు. ఎచ్.ఎం.ఎస్ చీఫ్ కల్వ కుంట్ల కవిత మెడికల్ బోర్డు జాప్యం పై నిరహార దీక్ష చేపడుతామని హేచ్చరించడంతో ప్రభుత్వం దిగి వచ్చి మెడికల్ బోర్డు నిర్వహణకు శ్రీకారం చుట్టిందని అన్నారు. ఇటీవల జరిపిన మెడికల్ బోర్డులో కేవలం 20 శాతం కార్మికులను మాత్రమే అన్ఫిట్ చేసి అర్హులైన వారిని విస్మరించారని అన్నారు. దీనిపై గుర్తింపు సంఘం నోరుమెదపక పోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే సింగరేణిలో మెడికల్ బోర్డు నిర్వహించి అర్హులైన కార్మికులకు న్యాయం చేయాలని లేని పక్షంలో ఎచ్.ఎం.ఎస్ ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా ఉద్యమాలు చేపడుతామని హేచ్చరించారు. ఈ సమావేశంలో హెచ్ఎంఎస్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి,పార్వతి రాజిరెడ్డి, బ్రాంచ్ కార్యదర్శి ఎర్ర శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ నీరటి కార్తిక్, లింగాల కిరణ్, శ్రావణ్, పురుషోత్తం తదితరులు, పాల్గొన్నారు.

## సీ.ఎం.పి.ఎఫ్ పై అధికారులతో సమీక్ష సమావేశం




మంచిర్యాల జిల్లా/ మందమర్రి, ఆగస్టు 27/ అక్షరం న్యూస్ –:

మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సీఎం పి ఎఫ్ సమీక్ష సమావేశం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. సింగరేణి ఉద్యోగులకు సీ.ఎం.పి.ఎఫ్ మరియు పెన్షన్ సేవలను ఎలాంటి జాప్యం లేకుండా, పారదర్శకంగా అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని సీ.ఎం.పి.ఎఫ్ రీజినల్ కమిషనర్లు (రీజన్–2) వై. భరత్ కుమార్ మరియు గోవర్ధన్ లు తెలిపారు.?సి–కేర్స్ పోర్టల్ సీ.ఎం.పి.ఎఫ్, పెన్షన్ లావాదేవీలన్నీ సంపూర్ణంగా సి–కేర్స్ డిజిటల్ పోర్టల్ ద్వారానే నిర్వహిస్తున్నారు.? కొత్తగా పెన్షన్ క్లెయిమ్‌లను అత్యంత వేగంగా పూర్తి చేసేందుకు 'ప్రయాస్' అనే నూతన పద్ధతిని అమలులోకి తెచ్చారు.?జీరో పెండింగ్ కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు క్లెయిమ్‌లన్నింటినీ ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ 'జీరో పెండింగ్' లక్ష్యాన్ని చేరుకుంటున్నట్లు స్పష్టం చేశారు. ఏరియాలో ఉన్న సంక్షేమ అధికారులు వారి వారి గనులలో పెండింగ్ లో ఉన్న పిఎఫ్ మరియు పెన్షన్స్ క్లెయిమ్స్ త్వరగా క్లియర్ చేయాలని కోరగా. సీఎం పిఎఫ్ రీజినల్ కమిషనర్ పెండింగ్ లో ఉన్న ప్రతి క్లైమ్ ను త్వరగా పరిశీలించి క్లియర్ చేస్తామని హామీ ఇచ్చారు. దళారులు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా కార్మికులు నేరుగా సేవలు పొందేలా చర్యలు తీసుకుంటున్నామని, ఉద్యోగులెవరూ ఇబ్బంది పడకుండా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ పర్యటన సందర్భముగా సీ.ఎం.పి.ఎఫ్ రీజినల్ కమిషనర్ వై. భరత్ కుమార్ ని మందమర్రి ఏరియా అధికారులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ?ఈ సమావేశంలో మందమర్రి ఏరియా డీజీఎం (పర్సనల్) అశోక్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ, సీ.ఎం.పి.ఎఫ్ సిబ్బంది ఎస్ ఎస్ ఏ, శ్రీమతి అనిత, వరప్రసాద్, వెంకట్ రెడ్డి, వివిధ గనుల సంక్షేమాధికారులు, సింగరేణి అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ కొలువులకు ఉచిత కోచింగ్ ఎస్సై జినీత్

- అర్హులైన యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలి.

భద్రాద్రి కొత్తగూడెం/జూలూరుపాడు/ఆగస్టు27/ అక్షరం న్యూస్



: మండలంలోని నిరుద్యోగ యువతి ,యువకులకు పోలీస్ శాఖలో ఉద్యోగాలకు ఉచిత కోచింగ్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి స్థానిక ఎస్సై జినీత్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలోని ఉద్యోగాలను లక్ష్యంగా చేసుకుని నిరుద్యోగ యువతి, యువకులకు కోసం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ శ్రీ బి. రోహిత్ రాజు, ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఉచిత సేమీ రెసిడెన్సియల్ కోచింగ్. జూలూరుపాడు మండలం నుండి పోలీస్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులు రాత పరీక్షతో పాటు ఫిజికల్ టెస్ట్‌కు అవసరమైన శిక్షణను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. జూలూరుపాడు మండల పరిధిలోనీ అర్హులైన యువతి, యువకులకు ఉచిత కోచింగ్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు,అభ్యర్థులకు ఉచిత క్లాస్‌రూమ్ కోచింగ్, ఫిజికల్ ట్రైనింగ్, స్టడీ మెటీరియల్, మధ్యాహ్న భోజనం అందించడంతో పాటు ప్రతి ఆదివారం వారపు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మండల పరిధిలోని పోలీస్ ఉద్యోగాలను ఆశిస్తున్న అర్హులైన నిరుద్యోగ యువతి,యువకులు 31.08.2026లోపు జూలూరుపాడు పోలీస్ స్టేషన్‌లో తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. అనంతరం 06.09.2026న స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి కోచింగ్‌కు అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

## ఎక్లాస్‌పూర్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అంతర్గాం మండలం ఎక్లాస్‌పూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో రాఖీ పౌర్ణమి సందర్భంగా రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ జూపాక మమత శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థినులు విద్యార్థులకు రాఖీలు కట్టి పరస్పరం శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రక్షాబంధన్ అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, సోదరభావం, పరస్పర గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ప్రతి అక్కా చెల్లెలికి, ప్రతి మహిళకు దేశంలో పూర్తి రక్షణ, భద్రత కల్పించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. మహిళలను గౌరవిస్తూ, వారికి రక్షణ కల్పించే సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.పాఠశాలల్లో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో ఐక్యత, స్నేహభావం, మానవీయ విలువలు పెంపొందుతాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గుమ్మడి శ్వేత, ప్రధానోపాధ్యాయుడు రామేశ్వర్, ఉపాధ్యాయురాలు జ్యోతి, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రక్షాబంధన్.. ధర్మానికి రక్షణగా ఐక్యంగా నిలుద్దాం...





సూర్యాపేట /నేరేడుచర్ల, ఆగస్టు 26: అక్షరం న్యూస్

హిందూ ధర్మం అతి ప్రాచీనమైనదని, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నల్గొండ విభాగ్ కార్యవాహ మంత్రి ప్రగడ శ్రీధర్ జీ అన్నారు.నేరేడుచర్ల పట్టణంలోని శ్రీ కోదండ రామాలయ ప్రాంగణంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో బుధవారం రక్షాబంధన్ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త రాచకొండ నాగ మాధవరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భారత్ మాత చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి ప్రగడ శ్రీధర్ జీ మాట్లాడుతూ రక్షాబంధన్ కేవలం ఒక దారంతో ఏర్పడే బంధం కాదని, హృదయాలను కలిపే పవిత్రమైన సోదర భావానికి ప్రతీక అన్నారు. "నేను నీకు రక్ష, నీవు నాకు రక్ష.. మనమందరం దేశానికి, ధర్మానికి రక్ష" అనే భావనతో అందరూ ఐకమత్యంతో జీవించాలని పిలుపునిచ్చారు.ఆధునిక యుగంలో విద్యార్థులు, యువత పెడదారి పట్టే అవకాశాలు ఉన్నందున వారితో



మమేకమై కుటుంబం, దేశం, ధర్మం పట్ల బాధ్యతలను వివరించాల్సిన అవసరం ఉందన్నారు. నేటి యువతే రేపటి దేశానికి మార్గనిర్దేశకులని, వారిని సరైన మార్గంలో నడిపించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు.రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 1925లో నాగపూర్‌లో స్థాపించబడిందని, శతాబ్ది ఉత్సవాల సందర్భంగా దేశవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొనతం సత్యనారాయణ రెడ్డి, ఆర్ఎస్ఎస్ పెద్దలు మెట్టు వేణుగోపాల్ రెడ్డి, తాటికొండ శ్రీనివాస్ రెడ్డి, రమణారావు, అనంతుల సత్యనారాయణ, కొనతం నాగిరెడ్డి, రాచకొండ శ్రీనివాస్, వీరవెల్లి కోటేశ్వరరావు, సంకల మద్ది సత్యనారాయణ రెడ్డి, సపావత్ రాము, నీల శ్రీనివాస్, తాళ్ల నరేందర్ రెడ్డి, గర్నె కామేశ్వరరావు, బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గారినే సతీష్, పీవీటీ, మెట్టు మధు, పారేపల్లి అశోక్, చారగండ్ల వెంకటేశ్వర్లు, మోహన్ రెడ్డి రాంబాబు, బలగం రాము, మన్నె బాలకృష్ణ, వెంపటి సత్యనారాయణ, శేఖర్ చారి తదితరులు పాల్గొన్నారు.





# విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ఎన్‌టీపీసీ భారీ విస్తరణ

- 2032 నాటికి 149 గిగావాట్లు.. 2037లో 244 గిగావాట్ల సామర్థ్యమే లక్ష్యం
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో విద్యుత్ ఉత్పత్తి 9 శాతానికి పైగా వృద్ధి: గురుదీప్ సింగ్

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 27 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

: దేశంలో విద్యుత్ అవసరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ఎన్‌టీపీసీ భారీ విస్తరణ ప్రణాళికను ప్రకటించింది. ప్రస్తుత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని గణనీయంగా పెంచడంతోపాటు పునరుత్పాదక, అణు, జల విద్యుత్, నిల్వ వ్యవస్థలు తదితర రంగాల్లో పెట్టుబడులను వేగవంతం చేయనున్నట్లు సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గురుదీప్ సింగ్ తెలిపారు. 2032 నాటికి 149 గిగావాట్ల స్థాపిత సామర్థ్యాన్ని, 2037 నాటికి 244 గిగావాట్ల సామర్థ్యాన్ని చేరుకోవడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.ఎన్‌టీపీసీ 2026--27 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు విద్యుత్ ఉత్పత్తిలో 9 శాతానికి పైగా వృద్ధిని నమోదు చేసిందని గురుదీప్ సింగ్ తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థ విస్తరణ, పారిశ్రామిక కార్యకలాపాలు, పట్టణీకరణ, విద్యుత్ ఆధారిత రవాణా, డిజిటల్ సేవలు, సమాచార కేంద్రాల పెరుగుదలతో రాబోయే సంవత్సరాల్లో విద్యుత్ డిమాండ్ మరింత బలపడుతుందని ఆయన పేర్కొన్నారు. దేశ గరిష్ఠ విద్యుత్ డిమాండ్ ఇప్పటికే 270 గిగావాట్లను దాటిందని, 2036 ఆర్థిక సంవత్సరం నాటికి సుమారు 459 గిగావాట్లకు చేరే అవకాశం ఉందని వివరించారు.సంస్థ ఇప్పటికే విస్తరణను వేగవంతం చేసింది. 2025--26 ఆర్థిక సంవత్సరంలో ఎన్‌టీపీసీ గ్రూప్ రికార్డు స్థాయిలో 9.6 గిగావాట్ల కొత్త సామర్థ్యాన్ని జోడించింది. ఇందులో దాదాపు 60 శాతం



అశిలాజ ఇంధనేతర విద్యుత్ వనరుల నుంచి రావడం సంస్థ వ్యూహంలో మార్పును సూచిస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో ఎన్‌టీపీసీ 432.2 బిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసింది.2032 లక్ష్యంలో భాగంగా పునరుత్పాదక విద్యుత్ సామర్థ్యాన్ని 60 గిగావాట్లకు పెంచాలని సంస్థ నిర్ణయించింది. అదే సమయంలో థర్మల్ విద్యుత్‌తో పాటు జల విద్యుత్, సౌర, పవన విద్యుత్, పంప్డ్ స్టోరేజీ, బ్యాటరీ నిల్వ వ్యవస్థలను సమన్వయం చేస్తూ భవిష్యత్ విద్యుత్ అవసరాలను తీర్చే సమగ్ర విద్యుత్ సంస్థగా ఎదగాలని ఎన్‌టీపీసీ భావిస్తోంది.ఈ విస్తరణకు 2037 వరకు సుమారు రూ.16.86 లక్షల కోట్ల మూలధన వ్యయం చేయాలని సంస్థ ప్రణాళిక రూపొందించింది. థర్మల్, జల విద్యుత్, పునరుత్పాదక విద్యుత్, నిల్వ వ్యవస్థలు, బొగ్గు గనులు, అణు విద్యుత్ తదితర రంగాల్లో ఈ పెట్టుబడులను వినియోగించనున్నారు. దీంతో దేశ విద్యుత్ రంగంలోనే అతిపెద్ద పెట్టుబడి కార్యక్రమాల్లో ఇది ఒకటిగా నిలిచే అవకాశం ఉంది.అణు విద్యుత్ రంగంలోనూ ఎన్‌టీపీసీ తన వాటాను గణనీయంగా పెంచుకునే దిశగా అడుగులు వేస్తోంది. 2047 నాటికి దేశ అణు విద్యుత్ సామర్థ్యం 100 గిగావాట్లకు చేరాలన్న ప్రభుత్వ లక్ష్యంలో 30 శాతం వాటాను సాధించాలని సంస్థ ఆశిస్తోంది. రాజస్థాన్‌లో ఎన్‌పీసీఐఎల్‌తో కలిసి 2.8 గిగావాట్ల ప్రాజెక్టును అభివృద్ధి చేస్తున్న ఎన్‌టీపీసీ, మరో 13 రాష్ట్రాల్లో 34 ప్రాంతాల్లో అణు ప్రాజెక్టుల అవకాశాలను పరిశీలిస్తోంది.మరోవైపు బొగ్గు వాయువీకరణ ఆధారిత కృత్రిమ సహజ వాయువు తయారీ ప్రాజెక్టుపైనా సంస్థ దృష్టి పెట్టింది. ఏడాదికి 5.75 లక్షల టన్నుల సామర్థ్యంతో చేపడుతున్న ఈ ప్రాజెక్టు పూర్తయితే దేశంలో ఈ తరహాలో తొలి ప్లాంట్‌గా నిలవనుంది. దిగుమతి చేసుకునే సహజ వాయువుకు ప్రత్యామ్నాయాన్ని అందించడం దీని ప్రధాన ఉద్దేశం.భారీ విస్తరణ ప్రణాళికకు బలమైన ఆర్థిక పునాది కూడా ఎన్‌టీపీసీకి ఉంది. 2025--26 ఆర్థిక సంవత్సరంలో సంస్థ రికార్డు స్థాయిలో రూ.27,546 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది. అంతకుముందు ఏడాదితో పోలిస్తే ఇది 15 శాతం అధికం. గ్రూప్ నిర్వహణ లాభం రూ.60,564 కోట్లకు చేరుకోగా, నికర విలువ సుమారు రూ.2.03 లక్షల కోట్లకు పెరిగింది.విద్యుత్ డిమాండ్ పెరుగుతున్న కొద్దీ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం, సంప్రదాయ విద్యుత్‌తో పాటు పునరుత్పాదక--అణు విద్యుత్‌కు ప్రాధాన్యం ఇవ్వడం, భారీ మూలధన పెట్టుబడులతో మొత్తం ఇంధన విలువ గొలుసులో విస్తరించడం ద్వారా ఎన్‌టీపీసీ తదుపరి దశ వృద్ధికి బాటలు వేస్తోంది.

## సమయ పాలన లేని పశువైద్య శాల

మహబూబాబాద్ జిల్లా గంగారం ఆగష్టు 27 (అక్షరం న్యూస్ ) గంగారం మండలం లోని కోమట్లగూడెంలో పశువైద్య శాల లో సమయపాలన పాటించకుండా వైద్యులు అందుబాటులో ఉండట్లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వైద్యశాలలో కనీసం పశువులకు నట్టల మాత్రలుకుడా అందుబాటులో ఉండట్లేదని ఆరోపణలు వెల్లుత్తుతున్నాయి వైద్యుల భాధ్యత రాహిత్యానికి తమపశువులు మృత్యువాతపడుతున్నాయన్నారుతమపశువులకు వైద్య సేవలుఅందేలాఅధికారులు చర్యలు చేపట్టాలని (గామస్తులు











## జమ్మికుంట పత్తి మార్కెట్ యార్డుకు మూడు రోజులు సెలవు - చైర్ పర్సన్ స్వప్న - సదానందం

కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 27/అక్షరం న్యూస్: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డుకు మూడు రోజుల పాటు సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న - సదానందం ఒక ప్రకటనలో తెలిపారు. సెలవుల వివరాలు:౹ తేది 28.08.2026, శుక్రవారం: రాఖీ పౌర్ణమి (రక్షా బంధన్) పండుగ సందర్భంగా సెలవు. ౹ తేది 29.08.2026, శనివారం: మార్కెట్ యార్డుకు సెలవు. ౹ తేది 30.08.2026, ఆదివారం: సాధారణ సెలవు. తిరిగి తేది 31.08.2026, సోమవారం నుండి మార్కెట్ యార్డు యథావిధిగా ప్రారంభమవుతుందని తెలిపారు. కావున శుక్రవారం నుండి ఆదివారం వరకు మూడు రోజుల పాటు మార్కెట్ యార్డు బంద్ ఉంటుందని, రైతు సోదరులు గమనించి సెలవు రోజుల్లో తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్ యార్డుకు తరలించవద్దని కోరారు.




## ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి.

- కరీంనగర్ జిల్లా ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి డిమాండ్



కరీంనగర్/హుజురాబాద్/, ఆగస్టు 27/అక్షరం న్యూస్:

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులకు నూతన వేతన సవరణను ప్రకటించి, ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని వెంటనే అమలు చేయాలని కరీంనగర్ జిల్లా ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి డిమాండ్ చేసింది. రాష్ట్ర ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి పిలుపు మేరకు బుధవారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జిల్లా సమితి సమన్వయకర్త దారం శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ధర్నాలో తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘం కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ పాల్గొని మాట్లాడారు. జూలై రెండు వేల ఇరవై మూడు నుండి అమలు చేయాల్సిన వేతన సవరణను వాయిదా వేస్తూ, ఆరు కరువు భత్యాలను నిలిపి ఉంచడం విడ్డూరంగా ఉందన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి నూతన వేతన సవరణను జూలై రెండు వేల ఇరవై మూడు నుండే అమలు చేస్తూ, నిలిచిపోయిన ఆరు కరువు భత్యాలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఎన్నికలకు ముందు అధికార పార్టీ తన ప్రణాళిక పత్రంలో పేర్కొన్న విధంగా అంశదాయక పింఛను విధానాన్ని రద్దు చేసి పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. విశ్రాంత ఉద్యోగులకు రావాల్సిన బకాయిలన్నింటినీ ఒకేసారి మంజూరు చేయాలని, నూతన ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని ఏమాత్రం ఆలస్యం లేకుండా రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులకు అందేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అదేవిధంగా ప్రత్యేక ఉపాధ్యాయులకు కాల్పనిక వార్షిక వేతన పెంపులను మంజూరు చేయాలని, రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల కోసం ప్రత్యేక సంచాలక విభాగాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ శాఖ అధ్యక్షులు భారత ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి చీకట్ల సమ్మయ్య, బాధ్యులు బొంగోని వెంకటయ్య, చొల్లేటి మల్లారెడ్డి, మండల వీరస్వామి, గౌరీశెట్టి సాంబయ్య, తాటిపాముల కనుకయ్య, గాజర్ల బుచ్చిరాజం, పెదపాటి రమేష్, తిరునగరి రమేష్, పరాంకుశం సనత్ కుమార్, నల్లా రాజిరెడ్డి, చాడ సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక పోలీస్ స్టేషన్ లో ముందస్తుగా రాఖీ పండుగ వేడుకలు



కరీంనగర్/వీణవంక/, ఆగస్టు 27/ అక్షరం న్యూస్: వీణవంక మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో గురువారం ముందస్తుగా రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. రక్షాబంధన్ పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో మండలంలోని, మహిళా సిబ్బంది, మహిళలు పెద్ద ఎత్తున పోలీస్ స్టేషన్ కు తరలివచ్చి పోలీస్ సిబ్బందికి రాఖీలు కట్టారు. ప్రజల రక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్న అన్నలకు రాఖీ కట్టడం ఎంతో సంతోషంగా ఉందని మహిళలు తెలిపారుఈ సందర్భంగా వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి మాట్లాడుతూ.. తమకు రాఖీ కట్టి సోదరులుగా భావించిన అక్కాచెల్లెళ్లకు రుణపడి ఉంటామని, మహిళల రక్షణకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మహిళలకు ఎలాంటి సమస్య వచ్చినా 112 డయల్ లేదా షీ టీమ్ ను సంప్రదించాలని సూచించారు. అనంతరం పోలీస్ సిబ్బంది మహిళలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ, కానిస్టేబుళ్లు, మహిళా పోలీసులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రాఖీ పౌర్ణమి చరిత్ర



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/ఆగస్టు 27/అక్షరం న్యూస్:–

రాఖీ రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంద్యాల పూర్ణిమలి అని కూడా పిలుస్తారు. అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. కొంతకాలం క్రితం వరకూ ఉత్తర , పశ్చిమ భారతదేశాలలో ఈ పండుగను చాలా వైభవంగా జరుపుకునేవారు. ఇప్పుడు దేశమంతటా జరుపుతున్నారు. అన్నకుగాని తమ్మునికిగాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండుగ ప్రధాన విశేషం. రాఖీ అనగా రక్షణ బంధం. ఇది అన్నా చెల్లెల్లు , అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహోత్తరమైన పండుగ. చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ. అది చాలా ఉత్సాహంతో జరుపుకుంటూరు.

### రక్షాబంధన్ ఎలా ప్రారంభమైందంటే

పూర్వం దేవతలకు , రాక్షసుల కు మధ్య పుష్కరకాలం యుద్ధం సాగింది. యుద్ధంలో ఓడిపోయిన దేవతల రాజు దేవేంద్రుడు నిర్వీర్యుడై , తన పరివారమంతటినీ కూడగట్టుకొని అమరావతిలో తలదాచుకుంటాడు. భర్త నిస్సాహాయతను చూసిన ఇంద్రాణి తరుణోపాయం ఆలోచిస్తుంది. రాక్షస రాజు అమరావతిని దిగ్బంధనం చేస్తున్నాడని తెలుసుకొని భర్త దేవేంద్రుడికి సమరం చేయడానికి ఉత్సాహాన్ని కల్పిస్తుంది. సరిగ్గా ఆ రోజు రావణ పౌర్ణమి కావడంతో పార్వతీ పరమేశ్వరుల ను, లక్ష్మీనారాయణులను పూజించి రక్షను దేవేంద్రుడి చేతికి కడుతుంది. అది గమనించిన దేవతలందరూ వారు పూజించిన రక్షలను తీసుకువచ్చి ఇంద్రుడికి కట్టి పంపుతారు. సమరంలో గెలిచిన ఇంద్రుడు తిరిగి త్రిలోక ఆధిపత్యాన్ని పొందుతాడు. శచీదేవి ప్రారంభించిన ఆ రక్షాబంధనం.. నేడు రాఖీ పండుగగా ఆచారమైందని పురాణాలు చెబుతున్నాయి.

### రాఖీపౌర్ణమి చరిత్ర:

### ద్రౌపది - శ్రీకృష్ణుని బంధం..

ఇతిహాసాల ప్రకారం చూస్తే ద్రౌపది శ్రీకృష్ణుడి కి అన్నాచెల్లెల అనుబంధం అత్యంత గొప్ప అనుబంధంగా కనిపిస్తుంది. శిశుపాలుడి ని శిక్షించే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగించిన కృష్ణుని చూపుడు వేలుకు రక్తం ధారగా కారుతుందట. అది గమనించిన ద్రౌపది తన పట్టుచీర కొంగు చింపి వేలికి కట్టు కట్టిందట. దానికి కృతజ్ఞతగా ఎల్లవేళలా అండగా ఉంటానని శ్రీకృష్ణుడు ద్రౌపదికి హామీ ఇస్తాడు. అందుకు ప్రతిగా దుశ్శాసనుడి దురాగతం నుండి చీరలిచ్చి ఆమెను కాపాడుతాడు.

### శ్రీ మహావిష్ణువు బలిచక్రవర్తి..

శ్రీ మహావిష్ణువు బలి చక్రవర్తి కోరిక మేరకు అతనితోపాటు పాతాళంలో ఉండిపోతాడు. శ్రీమహాలక్ష్మి వెళ్లి బలిచక్రవర్తికి రక్షాబంధంకట్టి తన భర్తను వైకుంఠానికి తీసుకొనిపోతుంది. అందుకే రక్షాబంధానికి ఇంత ప్రాధాన్యత ఏర్పడింది. (ప్రాచీన గాథ యేన బద్ధో బలీ రాజా దానవేంద్రో మహాబలః తేన త్వా మభిబధ్నామి రక్షే మా చల మా చల్న భావం.ఓ రక్షాబంధమా ! మహాబలవంతుడూ , రాక్షసరాజు అయిన బలిచక్రవర్తిని బంధించినావు. కాబట్టే నేను నిన్ను ధరిస్తున్నాను.

### అలెగ్జాండర్ భార్య పురుషోత్తముడి కథ:

చరిత్రపుటల్లో అలెగ్జాండర్ భార్య రోక్సానా తక్షశిల రాజు పురుషోత్తముడిని తన సోదరుడిగా భావించి రాఖీ కడుతుంది. జగజ్జేతగా మారాలనే తపనతో గ్రీకు యువరాజు అలెగ్జాండర్ క్రీస్తు పూర్వం 326లో భారత దేశంపై దండెత్తుతాడు. ఆ క్రమంలో బాక్ట్రియా (నేటి ఆఫ్ఘనిస్తాన్ )కు చెందిన యువరాణి రోక్సానాను వివాహం చేసుకుంటాడు. ఆమె వివాహసంబంధాన్ని ఉపయోగించుకుని మధ్య ఆసియా దేశాలను ముఖ్యంగా జీలం చినాబ్ నదుల మధ్య ఉన్న రాజ్యాలను జయించాలని అలెగ్జాండర్ ఆలోచన. అలెగ్జాండర్ యుద్ధం ప్రకటిస్తాడు. పురుషోత్తముడి శత్రు రాజు అంబి అలెగ్జాండర్‌ను భారతదేశంపై దండెత్తాలని ఆహ్వానిస్తాడు. పురుషోత్తముడు యుద్ధానికి సిద్ధమవుతాడు. అయితే అలెగ్జాండర్ భార్య రోక్సానా పురుషోత్తముడిని తన అన్నలా భావించి రాఖీ కడుతుంది. తన భర్త అయిన అలెగ్జాండర్‌ను చంపవద్దని రోక్సానా పురుషోత్తముడిని కోరుతుంది. దీంతో పురుషోత్తముడు యుద్ధం గెలిచినా అలెగ్జాండర్‌ను చంపకుండా విడిచిపెడతాడు.ఁం హయగ్రీవావతారం శ్రీ మహావిష్ణువు విజయగాధా పరంపరలలో హయగ్రీవావతారంలో జరిగిన విజయం కూడా విశేషంగా చెబుతారుపూర్వం ఓసారి హయగ్రీవుడు అనే ఓ రాక్షసుడు దేవిని గురించి తీవ్రంగా తపస్సు చేశాడు. ఆ తపస్సుకు మెచ్చిన దేవి వరం కోరుకొమ్మన్నప్పుడు తనకు మరణం లేకుండా చూడమన్నాడు. అయితే ఆమె అదిసాధ్యపడదని చెప్పినప్పుడు హయగ్రీవం (గుర్రపు తల) ఉన్నవాడి చేతిలో మాత్రమే తనకు మరణం వచ్చేలా అనుగ్రహించమన్నాడు. ఆమె ఆ రాక్షసుడిని అనుగ్రహించి అంతర్ధానమైంది. ఆ వరంతో ఆ రాక్షసుడు దేవతలను ముప్పతిప్పలు పెడుతుండేవాడు.

విష్ణుమూర్తి ఆ రాక్షసుడిని యుద్ధంలో నిరంతరం ఎదిరిస్తున్నా ఫలితం లేకపోయింది.

చివరకు శివుడు ఓ ఉపాయాన్ని పన్నాడు. శ్రీ మహావిష్ణువు ధనుస్సుకు బాణాన్ని సంధించి ఉంచి విపరీతమైన అలసట కలిగి అగ్రభాగాన వాలి నిద్రపోయాడు. ఆయనను నిద్రలేపటానికి దేవతలెవరికీ ధైర్యం చాలలేదు. అయితే ఆ దేవతలంతా

ఓ ఆలోచనకు వచ్చి వమ్రి అనే ఓ కీటకాన్ని పంపి ధనుస్సుకున్న అల్లెతాడును కొరకమని చెప్పారు. అలా చేస్తే తాడు వదులై విల్లు కదలి విష్ణువుకు మెలకువ వస్తుందన్నది వారి ఆలోచన. అయితే ఆ పురుగు తాడును కొరకగానే దేవతలు ఊహించని విధంగా వింటికి ఉన్న బాణం విష్ణువు మెడకు తగిలి ఆ దెబ్బకు విష్ణువు తల ఎటో ఎగిరి వెళ్ళింది. దేవతలు అంతటా వెదికారు కానీ ఆ తల కనిపించలేదు. బ్రహ్మదేవుడు వెంటనే దేవిని గురించి తపస్సు చేశాడు. అప్పుడామె ప్రత్యక్షమై ఒక గుర్రపు తలను తెచ్చి విష్ణుమూర్తి శరీరానికి అతికించమని చెప్పింది. దేవతలు అలాగే చేశారు. ఆ హయగ్రీవం అతికిన విష్ణుమూర్తిలో మళ్ళీ జీవం వచ్చి లేచాడు. ఆ లేచిన రోజే శ్రావణ పూర్ణిమ. ఆ తర్వాత హయగ్రీవుడుగా మారిన విష్ణుమూర్తి రాక్షసుడిని సులభంగా జయించాడు. దేవీ శక్తి మహిమను శ్రీ మహావిష్ణ తత్వాన్ని ఈ కథ తెలియచెప్తుంది. అందుకే శ్రావణ పూర్ణిమ నాడు హయగ్రీవ జయంతి కూడా జరపడం కనిపిస్తుంది.

## జమ్మికుంటలో ఎస్ ఐ ఆర్ 2026 ముసాయిదా ఓటర్ జాబితా పరిశీలన కార్యక్రమం



కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 27/అక్షరం న్యూస్: జమ్మికుంట పట్టణ పరిధిలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) 2026 ముసాయిదా ఓటర్ జాబితా పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటివరకు ఎస్ ఐ ఆర్ ఫారం నింపి ఓటర్ల వివరాలను సమర్పించడం జరిగిందని, అయితే కొంతమంది 2002 సంవత్సరానికి సంబంధించి తల్లిదండ్రుల వివరాలు సరిగా నింపకపోవడం, సరైన రికార్డులు ఇవ్వకపోవడం జరిగిందని తెలిపారు. అలాంటి వారికి తిరిగి నోటీసులు ఇచ్చి, వారి నుండి సమాచారం సేకరించేందుకు రెవెన్యూ, బి ఎల్ ఓ, మున్సిపల్ సిబ్బంది అందుబాటులో ఉన్నారని చెప్పారు. ఓటర్ జాబితాలో పేరు తప్పుగా నమోదైనా, ఇంటి నంబర్ తప్పుగా ఉన్నా, లేదా ఓటు మిస్ అయినా వెంటనే సంబంధిత బి ఎల్ ఓ లను, వార్డు ఆఫీసర్లను లేదా రెవెన్యూ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ ముసాయిదా జాబితాలో ఓటు తొలగించబడితే మళ్లీ రావడం కష్టమని, కాబట్టి ప్రజలందరూ సకాలంలో స్పందించి, తమ ఓటును సరిచేసుకోవాలని కోరారు. దీనికోసం తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బూరుగుపల్లి రాము, ఆర్ పి విజయ, సరళ, బి ఎల్ఓ లు, జిపి ఓ శ్రావణ్, అంగన్వాడీ టీచర్లు , వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వేధింపులకు గురైతే నిర్భయంగా పిర్యాదు చేయాలి

- గుడ్ టచ్.. బ్యాడ్ టచ్‌పై జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన.




రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -27(అక్షరం న్యూస్ )

జిల్లాలో విద్యార్థుల భద్రతను బలోపేతం చేయడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే గ ఆదేశాల మేరకు జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థలల్లో ప్రత్యేక అవగాహనకార్యక్రమల్లో భాగంగా విద్యార్థులకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్, పోక్సో చట్టం,సోషల్ మీడియా వినియోగం/మోసాలు,మహిళ చట్టాలపై అవగాహన కార్యక్రమంను ముస్తాబాద్ మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని అవునూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకి అవగాహన కార్యక్రమం చేపట్టారు., వేధింపులకు గురైతే వెంటనే నిర్భయంగా షీ టీమ్ నెంబర్ 87126 56425 కు ఫిర్యాదు చేయాలని , నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని షీ టీమ్అధికారులు సూచించారు. సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులకు స్పందించకూడదని , గుర్తు తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఏఎస్ఐలు ప్రమీల,రవి , సిబ్బంది శ్రీలత, ప్రియాంక,శ్రీనివాస్‌తో పాటు పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు ఫామ్ పాండ్ నిర్మాణానికి ముందుకు రావాలి







- భూగర్భ జలాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని,
- ముస్తాబాద్ మండలంలో వీబీ-జీ రామ్‌జీ పనుల పరిశీలన చేసిన డీఆర్ డీవో

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -27(అక్షరం న్యూస్

రైతుల పొలాల్లో వర్షపు నీటి సంరక్షణ కోసం ఫామ్ పాండ్‌ల (పంట కుంటలు) తవ్వకం అని,ప్రతి రైతు ఫామ్ పాండ్ నిర్మాణానికి ముందుకు వచ్చి భూగర్భ జలాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని,రాజన్న సిరిసిల్ల జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి లక్ష్మి నారాయణ పిలుపు నిచ్చారు గురువారం ముస్తాబాద్ మండలంలోని మద్దికుంట గ్రామంలో వీబీ-జీ రామ్‌జీ పథకం కింద చేపడుతున్న ఫారం పాండ్ల పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడరు రైతులు తమ వ్యవసాయ భూముల్లో ఫారం పాండ్లు (నీటి నిల్వ గుంతలు) తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఫారం పాండ్ల ద్వారా వర్షపు నీటిని భూమిలో నిల్వ చేసుకోవడంతో భూమిలో తేమ శాతం పెరిగి, పంటలకు అవసరమైన నీటి లభ్యత మెరుగుపడి, పంటల దిగుబడులు పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు.అనంతరం గ్రామంలోని కమ్యూనిటీ భూమిలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. నాటిన మొక్కల సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.అనంతరం ముస్తాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో పెన్షన్లకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముస్తాబాద్, గూడెం గ్రామాల్లో ఐకేపీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థుల యూనిఫారాల కుట్టు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. యూనిఫారాల కుట్టు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీపీఎం రవీందర్, ఎంపీడీవో లచ్చాలు, ఏపీవో ఆనందమోహన్, టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీనివాస్, సాయి కృష్ణ క్షేత్ర సహాయకులు స్వామి, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్' ముసాయిదాపై గ్రామ గ్రామాన గ్రామ సభలు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -27(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలపరిధిలో వివిధ గ్రామ పంచాయతీల కార్యాలయాలలో గ్రామ సర్పంచ్ ల ఆద్వర్యంలో సర్ పై గ్రామ సభలు నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేక సార్ పై గ్రామ సభలు నిర్వహించారు. సర్ లో నమోదైన సరైన సమాచారం లేని ఓటర్లకు జారీ చేసిన నోటీసులు సమర్పించవలసిన ధ్రువపత్రాలపై చర్చించారు.

ఓటర్ల జాబితాలో పేరు ఉండిసర్ లో నమోదు కాని వారు ఫారం 6 ద్వారా బీ ఎల్ ఓ లకు దరఖాస్తు చేయాలని సూచించారు. 01-10-2008 కంటే ముందు జన్మించిన యువత కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలని తెలిపారు బీ ఎల్ ఓ లు ప్రజా ప్రతినిధులు బీ ఎల్ ఓ లకు సహకరించాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమాల్లో వివిధ గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు ప్రజా ప్రతినిధులు ప్రజలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ఓటర్ల నమోదు పై గ్రామసభ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /ములకలపల్లి/ ఆగస్టు 28/ అక్షరం న్యూస్ -ములకలపల్లి మండలం మూకమామిడి పంచాయతీ లో మోగరలగుప్ప, మూకమామిడి పోలింగ్ బూత్ లలో గురువారం కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియపై స్థానిక సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది.ఈ గ్రామ సభలో కొత్త ఓటర్ల నమోదు, అభ్యంతరాల, స్వీకరణ, పేర్లు, చిరునామాలలో మార్పులు, చేర్పులు, తొలగింపులపై గ్రామసభ నిర్వహించడం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ దోమల అరుణ్ కుమార్ బిఎల్ఓ లు రమాదేవి,మడకం రాధ మరియు వార్డు మెంబర్లు తానం పావని,కీసరి రాజ్ కుమార్,బచ్చుల చైతన్య కుమారి,భూక్య అశోక్ మరియు బిఎల్ఎలు కోండ్రం ప్రసాద్, రింగు బాలకృష్ణ,కాకా బాబురావు,బచ్చుల సురేష్ మరియు గ్రామస్తులు అనంతుల సత్యనారాయణ, తాటి భద్రం, గడ్డం బాబు యువకులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ములకలపల్లిలో గ్రామసభ ఓటర్ల జాబితా ప్రదర్శన, ప్రత్యేక సమగ్ర సవరణపై అవగాహన.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి /ఆగస్టు 27/ అక్షరం న్యూస్ -



:?ములకలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక గ్రామసభను ఘనంగా నిర్వహించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి మరియు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీ వేణుగోపాల్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.?ఈ గ్రామసభలో ముసాయిదా ఓటర్ల జాబితాను బూత్ స్థాయి అధికారుల బి.ఎల్.ఓ చేత చదివి వినిపించారు. ముఖ్యంగా ఓటర్ల జాబితాలో గైర్హాజరైనవారు, వలస వెళ్లినవారు, మృతి చెందినవారు మరియు ద్విసభ్య (డబుల్ ఎంట్రీ) ఓట్లు ఉన్న వివరాలతో కూడిన జాబితాను ప్రజల సమక్షంలో చదివి వినిపించి పారదర్శకత పాటించారు.?అలాగే, ఓటర్ల జాబితాలో వ్యత్యాసాలు ఉన్న జాబితా మరియు మ్యాపింగ్ కాని జాబితాలను కూడా అధికారుల ద్వారా సవివరంగా వివరించారు. కొత్త ఓటర్ల నమోదు, పేర్ల తొలగింపు మరియు మార్పులు-చేర్పుల కోసం ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులను స్వీకరించే విధానంపై బూత్ స్థాయి అధికారులకు, గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.?ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మరియు ఎంపీడీవో ఎస్ వి సత్యనారాయణ తహశీల్దార్ స్వాతి బిందు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, బూత్ స్థాయి అధికారుల సూపర్‌వైజర్ రాంబాబు, వివిధ పోలింగ్ కేంద్రాల బూత్ స్థాయి అధికారులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ముత్యాలంపాడులో ఓటర్ల సవరణపై గ్రామసభ

- మొత్తం 691 ఓట్లు.. 27 మంది మృతిచెందినట్లు గుర్తింపు.
- సర్పంచ్ కల్లూరి కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహణ.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /ములకలపల్లి/ ఆగస్టు 27 /అక్షరం న్యూస్ -:

ములకలపల్లి మండలపరిధిముత్యాలంపాడు గ్రామపంచాయతీ లో గురువారం ఓటర్ల సవరణకు సంబంధించి గ్రామసభను నిర్వహించారు. సర్పంచ్ కల్లూరి కిషోర్ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించారు. గ్రామపంచాయతీలోని ఓటర్ల జాబితా వివరాలను సర్పంచ్ వెల్లడించారు. పంచాయతీ పరిధిలో మొత్తం 691 ఓట్లు ఉండగా, అందులో 27 మంది మృతిచెందిన వారి ఓట్లు ఉన్నట్లు గుర్తించినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ఓటర్ల జాబితాలో అర్హత కలిగిన కొత్త ఓటర్లు తమ పేర్లను నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. ?అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లు ఓటర్ల జాబితాలో ఉన్నాయో లేదో సరిచూసుకోవాలని సర్పంచ్ సూచించారు. జాబితాలో ఏవైనా తప్పులు మార్పులు లేదా చేర్పులు ఉంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ గ్రామసభలో ఉప సర్పంచ్ ఈసం శ్రీలత, బీఎల్‌వో నరసింహారావు, పంచాయతీ సెక్రటరీ బాలు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడికి ఒకే ఓటు హక్కు ఉండాలి

**తహసీల్దార్ కనకయ్య**



చిగురుమామిడి /ఆగస్టు 27, అక్షరం న్యూస్,

దేశంలో ప్రతి పౌరుడికి ఒకే ఓటు హక్కు ఉండాలని, రెండు చోట్ల ఓటు కలిగి ఉండడం చట్టప్రకారం నేరమని చిగురుమామిడి తహసీల్దార్ కనకయ్య స్పష్టం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ఓటర్ల ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని ఇందుర్తి గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఓటర్ల జాబితా వివరాలను గ్రామస్థులకు వెల్లడించి పలు సూచనలు చేశారు.గ్రామంలో డబుల్ ఓట్లు, మరణించిన వారి పేర్లను పరిశీలించి తొలగించామని తహసీల్దార్ తెలిపారు. పరిధి దాటి నమోదైన (నాన్ మ్యాపింగ్) 204 మంది ఓటర్లను గుర్తించి నోటీసులు జారీ చేశామని, వారిలో 142 మంది తగిన ఆధారాలతో హాజరైనట్లు పేర్కొన్నారు.స్పందించని వారికి, అందుబాటులో లేని వారికి మళ్లీ నోటీసులు ఇచ్చామన్నారు. ఆగస్టు 27 నుంచి అక్టోబరు 17 వరకు మండలంలోని రోజుకో గ్రామంలో విచారణ (హియరింగ్) నిర్వహిస్తామని, అక్టోబరు 19న ఓటర్ల తుది జాబితాను ప్రకటిస్తామని వెల్లడించారు.ఈ ఏడాది అక్టోబరు 1 నాటికి 18 ఏళ్లు నిండే వారు ఫారం-6 ద్వారా కొత్త ఓటుకు దరఖాస్తు చేసుకోవాలని, పేర్లు, చిరునామా సవరణలు లేదా ఒకే కుటుంబానికి చెందిన ఓట్లను ఒకే పోలింగ్ కేంద్రానికి మార్చుకునేందుకు ఫారం-8 వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింతపూల నరేందర్, మండల సూపర్‌వైజర్ (ఆర్ఐ) నాగరాజు, పంచాయతీ అధికారులు బాలయ్య, శ్రీనివాస్, వార్డు సభ్యులు, బిఎల్వోలు కుట్ల విజయ, మవురవ్వ, కొడకండ్ల లక్ష్మి, చింతపూల సరస్వతి, గ్రామస్థులు తదితరులు

## దమ్మపేటలో గిరిజన ఉద్యోగుల క్రీడా సంబరాలు

- ఉత్సాహంగా డివిజన్ స్థాయి పోటీలు
- 5 కాంప్లెక్స్‌లో 125 క్రీడాకారుల భాగస్వామ్యం.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి /ఆగస్ట్ 27/ అక్షరం న్యూస్ -:

జాతీయ క్రీడా దినోత్సవం (నేషనల్ స్పోర్ట్స్ డే) సందర్భంగా భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఆదేశాల మేరకు గిరిజన సంక్షేమ శాఖ ఉద్యోగులు, ఉపాధ్యాయుల కోసం దమ్మపేట డివిజన్ స్థాయి క్రీడా పోటీలను బుధవారం కమలాపురం ఆశ్రమ ఉన్నత పాఠశాలలో అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. చింత బుచ్చి రాములు అధ్యక్షతన పోటీలను దమ్మపేట సహాయ గిరిజన అభివృద్ధి అధికారి కె. చంద్రమోహన్ క్రీడల అధికారి బొల్లి గోపాల రావు జ్యోతి వెలిగించి లాంచనంగా ప్రారంభించారు. విధులతో పాటు ఇటువంటి క్రీడలు ఉద్యోగుల్లో మానసిక ఉల్లాసాన్ని శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.? ఐదు స్కూల్ కాంప్లెక్స్‌ల నుంచి ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెద్దఎత్తున తరలివచ్చారు. చీపురుగూడెం కాంప్లెక్స్ 25 మంది, పార్కలగండి కాంప్లెక్స్ 25 మంది, కమలాపురం కాంప్లెక్స్ 25 మంది, సున్నంబట్టి కాంప్లెక్స్ 25 మంది, కిన్నెరసాని కాంప్లెక్స్ 25 మంది చొప్పున మొత్తం 125 మంది క్రీడాకారులు ఉత్సాహంగా పోటీల్లో పాలుపంచుకున్నారు. ఉద్యోగుల కోసం వాలీబాల్, షటిల్, క్రికెట్, కారమ్స్, చెస్, షాట్ పుట్, రన్నింగ్ పోటీలను నిర్వహించగా ఉపాధ్యాయులు కేటాయించిన విభాగాల్లో క్రీడాస్ఫూర్తితో రాణించారు.?ఈ డివిజన్ స్థాయిలో ప్రతిభ కనబరిచి ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 29న కిన్నెరసాని క్రీడా పాఠశాలలో జరిగే జిల్లా స్థాయి క్రీడల్లో పాల్గొంటారని నిర్వాహకులు అన్నారు. జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు. ఈ క్రీడల విజయవంతానికి పాల్గొన్న పీడీలు బాలసుబ్రహ్మణ్యం, సైదులు, శ్రీనగేష్, గోపాల్ రావు, వెంకన్న మరియు పీఈటీలు ప్రత్యూష, వాణి, కృష్ణవేణి, అశోక్, రవి, వీరభద్రం తదితరులతో కూడిన నిర్వహణ కమిటీ ఏర్పాట్లను పర్యవేక్షించి, పోటీలు సజావుగా సాగేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నరని పేర్కొన్నారు.



## రక్షకభటులకు రాఖీ కట్టిన శిశు మందిర్ విద్యార్థులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి /ఆగస్ట్ 27 /అక్షరం న్యూస్-:

ములకలపల్లి మండల కేంద్రంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల విద్యార్థులు ఆచార్యులు కలిసి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ముందస్తు రాఖీ వేడుకలను అత్యంత ఘనంగా ఉత్సాహంగా నిర్వహించారు. సమాజ రక్షణ కోసం రేయింబవళ్లు శ్రమిస్తున్న పోలీసులకు విద్యార్థినిలు స్వయంగా రాఖీలు కట్టి తమ ప్రేమను, కృతజ్ఞతను చాటుకున్నారు.?ఈ సందర్భంగా ఏఎస్ఐ పుల్లారావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. పోలీసు వ్యవస్థ విధి నిర్వహణ తీరును, సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్రను చిన్నారులకు అర్థమయ్యే రీతిలో చక్కగా వివరించారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సమాజంలో మంచి



నడతతో బాధ్యతగల పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతి శిశు వ ం ం ది ం ్ ప్రధానోపాధ్యాయురాలు మడకం కమలాకుమారి ఏఎస్ఐ పుల్లారావు, కానిస్టేబుల్ ముత్తయ్య, బి. లక్ష్మి, పి. తిరుపతి రావు పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సర్ పేరుతో అర్హులైన వారి ఓట్ల ను తొలగించోద్దు

- ఇతర కారణాలతో తోలగించబడిన ఓట్ల ను బిఎల్ఏ లను కలుపుకొని సర్వే నిర్వహించాలి.
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య డిమాండ్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి /ఆగస్ట్ 27/ అక్షరం న్యూస్–:

సర్ పేరుతో అర్హులైన వారి ఓట్ల ను తొలగించోద్దని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు. ప్రతి ఇంటికి వెళ్ళి క్షుణ్ణంగా పరిశీలించి భారత పౌరులకు ఓటు హక్కు కోల్పోకుండా ప్రతి వ్యక్తి ఓటు హక్కు కల్పించాలని అన్నారు. బిఎల్ఏ లను కలుపుకొని సర్వే నిర్వహించాలన్నారు. వలస ఆదివాసి ఓట్లు తోలగిస్తున్నారని సరైనది కాదని వలస ఆదివాసిలు వాళ్ళు భారత దేశ పౌరులేనని అన్నారు. గ్రామీణ ప్రాంతాలను దృష్టిలో ఉంచుకొని కొంత సడలింపు ఇవ్వాలని ఏజెన్సీ లో చదువుకోని గిరిజనులు నష్టపోయే ప్రమాదం వున్నదని వారికి అవగాహన కల్పించి ప్రతి ఒక్కరికి ఓటు ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, గౌరీ నాగేశ్వరరావు, వూకంటి రవికుమార్, మాలోతు రావూజ, నిమ్మల మధు,పాయం అమల, గోగ్గల ఆదినారాయణ, లక్ష్మి నరసయ్య, వర్షా శ్రీరాములు, కీసరి వెంకట్రావ్, కుంజా రామ్మూర్తి, మంచాల సారయ్య, బైరు ప్రసాద్, పద్దం తిరుపతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ క్రాప్ బుకింగ్‌కు రైతులు సహకరించాలి

- సన్న రకాల ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ పొందాలంటే నమోదు తప్పనిసరి.
- మండల వ్యవసాయ శాఖ అధికారి పద్మ..



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/ఆగస్టు 27/అక్షరం న్యూస్:–

వానాకాలం పంటల సాగు వివరాలను నమోదు చేసేందుకు భీమదేవరపల్లి మండలంలో డిజిటల్ క్రాప్ బుకింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. ఇందులో భాగంగా వాలంటీర్లు గ్రామాల్లోని రైతుల పొలాల వద్దకు వెళ్లి సర్వే నంబరు వారీగా పంట వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. గురువారం గట్ల నర్సింగాపూర్ గ్రామంలో పంటలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి పద్మ ఈ సందర్భంగా మాట్లాడుతూరైతు పేరు, పంట రకం, విత్తన రకం, సాగు విస్తీర్ణం తదితర వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి డిజిటల్ క్రాప్ బుకింగ్‌లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. వాలంటీర్లు పొలాల వద్దకు వచ్చినప్పుడు రైతులు అందుబాటులో ఉండి తమ పంటకు సంబంధించిన వివరాలను సరిగా నమోదు చేయించుకోవాలని సూచించారు.బోనస్‌కు కీలకండిజిటల్ క్రాప్ బుకింగ్‌లో నమోదైన వివరాల ఆధారంగానే సన్న రకాల ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 చొప్పున రాష్ట్ర ప్రభుత్వం బోనస్ అందజేస్తుందని పద్మ తెలిపారు. పంట వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోని రైతులు ధాన్యం విక్రయించే సమయంలో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు.మండలంలోని ప్రతి రైతు వాలంటీర్లు తమ పొలాల వద్దకు వచ్చినప్పుడు సహకరించి. పంట వివరాలను పరిశీలించి తప్పులు లేకుండా నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి పద్మ కోరారు.

# బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి



కరీంనగర్ /ఇల్లందకుంట, ఆగస్టు 27/ అక్షరం న్యూస్:

ఇల్లందకుంట మండల పరిధిలోని కనగర్తి గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు.పూర్తి వివరాల్లోకి వెళితే హనుమకొండ జిల్లా, కమలాపూర్ మండలం, గుండేడు గ్రామానికి చెందిన మేకల ప్రభాకర్ (40), తాపీ మేస్త్రీ పని చేస్తుంటాడు. ఈ నెల 14వ తేదీ రాత్రి 11:30 గంటల సమయంలో తన బజాజ్ సిటీ–100 బైక్ పై వెళ్తుండగా కనగర్తి గ్రామ శివారులోకి రాగానే వాహనాన్ని అతివేగంగా, అజాగ్రత్తగా నడపడం వల్ల అదుపుతప్పి కిందపడిపోయాడు. ఈ ప్రమాదంలో ఆయన తలకు, శరీర భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి.వెంటనే స్థానికులు 108 అంబులెన్స్ ద్వారా జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆగస్టు 26న సాయంత్రం 4 గంటలకు ప్రభాకర్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.మృతుడి భార్య మేకల రమాదేవి (38) ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇల్లందకుంట పోలీసులు ఆగస్టు 27 కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు.

# రోస్టర్ లోపాలతో మాలలకు తీవ్ర అన్యాయం

- ఆగస్టు 31న చలో సెక్రటేరియట్ ముట్టడిని విజయవంతం చేయాలి.
- జై తెలంగాణ మాల మహానాడు వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు దళిత రత్న నల్లల కనకరాజు.




పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్ / ఆగస్టు27 / అక్షరం న్యూస్ –:

విద్యా,ఉద్యోగ అవకాశాలలో జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని,రోస్టర్ విధానాన్ని సమీక్షించి వెంటనే సవరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 31న తలపెట్టిన చలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జై తెలంగాణ మాల మహానాడు వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు దళితరత్న నల్లల కనకరాజు పిలుపునిచ్చారు. గురువారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో చలో సెక్రటేరియట్ ముట్టడికి సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నల్లల కనకరాజు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల ప్రధాన ఉద్దేశం అణగారిన వర్గాలకు విద్య, ఉద్యోగ రంగాల్లో సమాన అవకాశాలు కల్పించడమేనని గుర్తుచేశారు. ప్రస్తుత రోస్టర్ విధానం కారణంగా మాలలకు రావాల్సిన అవకాశాలు తగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోస్టర్‌లో 22వ స్థానం మహిళలకు,46వ స్థానం పురుషులకు కేటాయించడం వల్ల ప్రతి ఉద్యోగ నియామకంలో మాలలకు అన్యాయం జరుగుతోందని, ఒక తరం విద్యార్థులు, నిరుద్యోగులు అవకాశాలు కోల్పోయేలా ఈ విధానం ఉండకూడదని స్పష్టం చేశారు. గత 30 ఏళ్లుగా వర్గీకరణకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాలు చేస్తున్నామని, రాష్ట్రంలోని మంత్రులు,ఎమ్మెల్యేలకు అనేకసార్లు వినతిపత్రాలు అందజేసినా సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు.మాల విద్యార్థులు ఎంతో కష్టపడి చదువుకున్నప్పటికీ,నియామకాల సమయంలో రోస్టర్ లోపాల వల్ల వారి కష్టం వృథా అవుతోందని వాపోయారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ, ప్రస్తుత రోస్టర్ విధానం వల్ల మాల ఉద్యోగులు, విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతోందని అన్నారు. మాలలకు జరుగుతున్న ఈ అన్యాయాన్ని అరికట్టి,విద్య, ఉద్యోగ రంగాల్లో సమాన అవకాశాలు కల్పించేలా రోస్టర్ విధానాన్ని సవరించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఆగస్టు 31లోపు ప్రభుత్వం ఈ సమస్యపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కరీంనగర్ నగర అధ్యక్షులు మద్దెల రాజేందర్, మానకొండూరు నియోజకవర్గం ఇంచార్జ్ లింగం కుమార్, రాష్ట్ర నాయకులు గూళ్ళ రాజు, కోదాటి రాజకొమురయ్య, కుంచం మల్లయ్య, కట్టెకొల మధు, మట్ట రాజయ్య, కాసర్ల సాంబశివ రావు, పెద్దపెల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గొర్రె జితేందర్ జిల్లా నాయకులు ఎర్ర రాజయ్య మద్దెల శ్రీను,బండ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# దేవదుర్గ గని నుంచి బంగారం, రాగి వెలికితీసి దేశ సంపద పెంచుదాం





- స్థానికుల సహకారంతో అన్వేషణ పనులు వేగవంతం చేయాలి: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- దేవదుర్గలో సింగరేణి స్థల కార్యాలయం ఏర్పాటు చేయాలని ఆదేశం

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: కర్ణాటకలోని దేవదుర్గ ప్రాంతంలో బంగారం, రాగి ఖనిజాలను పెద్ద ఎత్తున వెలికితీసి దేశ సంపదను పెంపొందించేందుకు కృషి చేయాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.




రాయచూరు జిల్లా దేవదుర్గ తాలూకా లింగదహల్లి గ్రామంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో చేపట్టనున్న బంగారం, రాగి ఖనిజ అన్వేషణ కార్యక్రమాన్ని గురువారం ఆయన అధికారికంగా ప్రారంభించారుఅనంతరం అన్వేషణ చేపట్టనున్న ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన భట్టి విక్రమార్క.. సింగరేణి అధికారులు సేకరించిన వివిధ ఖనిజ నమూనాలను పరిశీలించి, బంగారం, రాగి నిక్షేపాల అన్వేషణ, వెలికితీత ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సింగరేణి అధికారులు, కర్ణాటక రాష్ట్ర అధికారులతో సమీక్ష నిర్వహించి అన్వేషణ పనుల పురోగతిపై దిశానిర్దేశం చేశారు.సుమారు 136 సంవత్సరాల సుదీర్ఘ మైనింగ్ అనుభవం ఉన్న సింగరేణి సంస్థ కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన టెండర్ల ద్వారా దేవదుర్గ ఖనిజ బ్లాక్ అన్వేషణ హక్కులను దక్కించుకుందని భట్టి విక్రమార్క తెలిపారు. స్థానికుల సహకారంతో అన్వేషణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇక్కడ బంగారం, రాగి నిక్షేపాలు పెద్ద ఎత్తున ఉన్నట్లు నిర్ధారణ అయితే స్థానికంగా నిరుద్యోగ యువతకు భారీగా ఉపాధి అవకాశాలు లభించడంతోపాటు ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అన్వేషణ పనుల పర్యవేక్షణకు సింగరేణి అధికారులు స్థానికంగానే ఉండేలా దేవదుర్గలో స్థల కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇందుకోసం రెవెన్యూ అధికారులు స్థలం కేటాయించిన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని సూచించారు. రాకపోకలకు సౌకర్యంగా హెలిప్యాడ్ ఏర్పాటు చేయనున్నట్లు కూడా తెలిపారు.

కృష్ణానదికి ఇరువైపులా నివసించే తెలుగు, కర్ణాటక ప్రజలకు చారిత్రక, సాంస్కృతికంగా విడదీయరాని బంధం ఉందని భట్టి విక్రమార్క అన్నారు. గతంలో ఈ ప్రాంతం హైదరాబాద్ రాష్ట్రంలో భాగంగా ఉండేదని, రెండు ప్రాంతాల ప్రజల మూలాలు ఒక్కటేనని గుర్తుచేశారు. స్థానిక ప్రజల సహకారంతో దేవదుర్గ ఖనిజ అన్వేషణ ప్రాజెక్టును విజయవంతం చేసి రెండు రాష్ట్రాల అభివృద్ధితోపాటు దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడాలని ఆకాంక్షించారు.దేవదుర్గ ప్రాంతంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని సింగరేణి సంస్థ ఛైర్మన్, ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి తెలిపారు. గతంలో తాను ఇక్కడ సీఐగా పనిచేశానని గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం సింగరేణి సంస్థ ఛైర్మన్‌గా ఇదే ప్రాంతంలో బంగారం, రాగి ఖనిజ అన్వేషణ పనులను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. పరమానంద స్వామి ఆశీస్సులతో ఈ ప్రాంతంలో బంగారు నిక్షేపాలు లభించి స్థానికులకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కలగాలని ఆకాంక్షించారు.అంతకుముందు లింగదహల్లి గ్రామానికి చేరుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కాంగ్రెస్ నాయకుడు రవి బోసురాజు, స్థానిక సర్పంచ్ ఎల్లమ్మ తదితరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం దేవదుర్గ బంగారు ఖనిజ బ్లాక్ ప్రాంతాన్ని పరిశీలించిన ఆయన.. లింగదహల్లిలోని చారిత్రక శ్రీ పరమానంద శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ సీకే వెంకటేశ్వర్లు, జీఎం పంకజ్ కులశ్రేష్ఠ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ప్రజాప్రతినిధులు, సింగరేణి ఉన్నతాధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# జమ్మికుంటలో బురదమయంగా రోడ్లు - ప్రజలు, విద్యార్థుల అవస్థలు






**•మున్సిపాలిటీ చైర్మన్ వార్డు పక్క వార్డులోనే ఇలాంటి పరిస్థితి**

కరీంనగర్/జమ్మికుంట/, ఆగస్టు 27/అక్షరం న్యూస్:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు అధ్వాన్నంగా మారాయి. జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ వార్డు పక్కవాడిలోనే ఇలాంటి పరిస్థితి ఏర్పడింది. కొద్దిపాటి వర్షానికే రోడ్లన్నీ బురదమయంగా మారి గుంతల్లో నీరు నిలిచిపోతోంది. దీంతో స్థానిక ప్రజలు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రోడ్లతో పాటు అంతర్గత కాలనీ రోడ్లు కూడా పూర్తిగా దెబ్బతిన్నాయి. వర్షపు నీరు గుంతల్లో నిలిచి చెరువులను తలపిస్తున్నాయి. ద్విచక్ర వాహనదారులు జారిపడుతుండగా, ఆటోలు, వాహనాలు బురదలో చిక్కుకుపోతున్నాయి. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో స్కూళ్లకు వెళ్లే విద్యార్థులు బురదలో నడుస్తూ వెళ్లాల్సి వస్తోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోడ్లపై మురుగునీరు నిలిచిపోవడంతో దుర్వాసన వస్తోందని, దోమలు పెరిగి రోగాల బారిన పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి తాత్కాలిక మరమ్మతులు చేసి, శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో రహదారి గుంతలుగా ఏర్పడి వాహనదారులకు విద్యార్థులకు ఇబ్బందికరంగా మారిందని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వడ్లూరి కిషోర్ అన్నారు. నిత్యం ప్రజలు వాహనదారులు విద్యార్థులు దారి గుండా వెళ్తారని స్థానికంగా ఉన్న కమిషనర్ దృష్టి పెట్టి తాత్కాలిక మరమ్మతులు చేసి ఈ యొక్క సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని కిషోర్ కోరారు.



# వ్యవసాయ బావిలోకి దూసుకెళ్లిన కారు మహిళ మృతి





**ప్రమాదంలో మరో ముగ్గురికి తీవ్ర గాయాలు..**

హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/ఆగస్టు 27/అక్షరం న్యూస్:–

వివాహ వేడుకకు హాజరై స్వగ్రామానికి తిరిగి వెళ్తున్న కారు అదుపుతప్పి వ్యవసాయ బావిలోకి దూసుకెళ్లిన ఘటనలో ఓ మహిళ మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదం భీమదేవరపల్లి మండలం రాంనగర్ (మంగళపల్లి) శివారులో గురువారం చోటుచేసుకుంది.కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం బొమ్మకల్ గ్రామానికి చెందిన ఏలూరి రవీందర్‌రెడ్డి, ఏలూరి వీరారెడ్డి, ఏలూరి కిరణ్, ఏలూరి రాధా(61) గురువారం హుస్నాబాద్ మండలం పోతారం శుభం గార్డెన్‌లో జరిగిన వివాహ వేడుకకు హాజరయ్యారు. అనంతరం కారులో స్వగ్రామానికి బయలుదేరారు.రాంనగర్ (మంగళపల్లి) శివారు వద్దకు చేరుకోగానే కారు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న వ్యవసాయ బావిలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఏలూరి రాధా(61) అక్కడికక్కడే మృతి చెందారు. కారులో ఉన్న మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి.

సమాచారం అందుకున్న ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ముల్కనూర్ ఎస్సై రాజు, వంగర ఎస్సై దివ్య, ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బావిలో పడిన కారును బయటకు తీసి గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి గల



కారణాలపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

## సింగరేణి అభివృద్ధిపై ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సమీక్ష

**•ఆపరేషన్స్ డైరెక్టర్‌తో కీలక అంశాలపై రివ్యూ మీటింగ్‌లి**

**•జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 27 పెద్దపల్లి జిల్లా అక్షరం**



రామగుండం నియోజకవర్గ అభివృద్ధి, సింగరేణి ప్రాంత సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సింగరేణి సంస్థ ఆపరేషన్స్ డైరెక్టర్ సూర్యనారాయణతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సింగరేణి సంస్థకు సంబంధించిన పలు కీలక అంశాలపై ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సమగ్రంగా సమీక్షించారు. సింగరేణి కార్యకలాపాల పురోగతి, అభివృద్ధి పనులు, కార్మికులు మరియు ప్రజలకు సంబంధించిన సమస్యలు, భద్రతా చర్యలు, పెండింగ్ పనులు తదితర అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు.

ప్రాంత ప్రజల అవసరాలకు అనుగుణంగా సింగరేణి సంస్థ చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని ఆదేశించారు.అలాగే సింగరేణి ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ, మౌలిక వసతులు, భద్రత, ప్రజా సమస్యలు మరియు అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సూచించారు. రామగుండం ప్రాంత సమగ్ర అభివృద్ధికి సింగరేణి సంస్థ సహకారం మరింత పెరగాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో నగర మేయర్ మహంకాళి స్వామి, ఆర్‌జీ--1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, ఆర్‌జీ--2 జనరల్ మేనేజర్ లక్ష్మీపతి గౌడ్ , ఏసీపీ, ఎంఆర్‌ఓతో పాటు సింగరేణి మరియు వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ఆయా శాఖలకు సంబంధించిన సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ప్రజా సంక్షేమం, ప్రాంత అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ సీనియర్ నేత దూడల సంపత్ గౌడ్ మృతి పట్ల మంత్రి పొన్నం సంతాపం

**• కుటుంబానికి అండగా ఉంటాం మంత్రి పొన్నం ప్రభాకర్..**



ఎ ా న ు వ ు క ొ ం డ జిల్లా/భీమదేవరపల్లి/ఆగస్టు 27/అక్షరం న్యూస్:

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమకొండ జిల్లాభీమదేవరపల్లి మండలం కొత్తకొండ మాజీ సర్పంచ్ దూడల సంపత్ గౌడ్ ఆకస్మిక మృతి పట్ల రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.సంపత్ గౌడ్ మృతి కాంగ్రెస్ పార్టీకి హుస్నాబాద్ నియోజకవర్గానికి తీరని లోటని మంత్రి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సేవకు సంపత్ గౌడ్ అందించిన సేవలను ఆయన స్మరించుకున్నారు. సంపత్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.విషాద సమయంలో సంపత్ గౌడ్ కుటుంబ సభ్యులకు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించేలా పార్టీ శ్రేణులు వారికి అండగా నిలవాలని మంత్రి సూచించారు.

## ఎస్ఐఆర్-2026పై గ్రామసభలు ముసాయిదా ఓటరు జాబితా పరిశీలన

**• ఓటరు వివరాల్లో తప్పులుంటే సరి చేసుకోవాలి..**

**• తహాశీల్దార్ రాజేష్..**



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/ఆగస్టు 27 అక్షరం న్యూస్:–

తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)–2026 ప్రక్రియలో భాగంగా గురువారం గ్రామసభలు నిర్వహించారు. తహాశీల్దార్ రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.గ్రామసభల్లో బీఎల్ఓలు ముసాయిదా ఓటరు జాబితాను ప్రజలకు చదివి వినిపించారు. జాబితాలో పేర్లు చిరునామాలు ఇతర వివరాల్లో తప్పులు మార్పులు లేదా అసాధారణ నమోదులు ఉంటే సరిచేసుకునేందుకు ప్రజలకు అవకాశం కల్పించారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను గ్రామసభల్లోనే స్వీకరించారు.ఓటరు జాబితాలో తమ వివరాలను ప్రతి ఒక్కరూ పరిశీలించుకుని ఏవైనా తప్పులు ఉంటే నిర్ణీత ప్రక్రియ ద్వారా సవరణకు దరఖాస్తు చేసుకోవాలని తహాశీల్దార్ రాజేష్ సూచించారు. ఓటర్ల జాబితా పక్కాగా ఉండేలా ఎస్ఐఆర్–2026 ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామసభల నిర్వహణ తీరును నాయబ్ తహాశీల్దార్ పరిశీలించారు. ఆయా గ్రామాల్లో బీఎల్ఓలు చేపట్టిన ప్రక్రియను పరిశీలించి, ప్రజలకు అందుతున్న సమాచారం స్వీకరిస్తున్న దరఖాస్తుల వివరాలను తెలుసుకున్నారు.

# హుజురాబాద్ మున్సిపల్ డంపింగ్ యార్డ్ పరిశీలించిన జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా





కరీంనగర్ హుజురాబాద్ ఆగస్టు 27 అక్షరం న్యూస్:
హుజురాబాద్ మండలం సిర్సపల్లి సమీపంలో జాతీయ రహదారి 563ని ఆనుకొని ఉన్న డంపింగ్ యార్డ్ ను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా గురువారం రాత్రి పరిశీలించారు.

జాతీయ రహదారిని ఆనుకొని డంపింగ్ యార్డ్ ఉండడం పట్ల భారత జాతీయ రహదారుల ప్రాధికారత సంస్థ అభ్యంతరం వ్యక్తం చేసిన నేపథ్యంలో ఈ స్థలాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా రెవిన్యూ, మునిసిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న స్థలంలో కొంత దూరం వరకు చెత్త డంప్ చేయడం నిలిపివేయాలని అన్నారు. ఇదే స్థలంలో రహదారికి కొంత దూరం తర్వాత డంప్ చేయాలని సూచించారు. రహదారిని అనుకున్న స్థలంలో పచ్చదనం పెంపొందించాలని, మొక్కలు నాటి సంరక్షించాలని అన్నారు.రెవిన్యూ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో చెత్త సేకరించే వాహనాలు జాతీయ రహదారి నుండి కాకుండా ప్రత్యామ్నాయ మార్గాల నుండి ఈ స్థలంలోకి వచ్చి డంప్ చేసేలా ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేయాలని అన్నారు. జాతీయ రహదారి నుండి చెత్త సేకరణ వాహనాలు వెళ్లకుండా చూడాలని, హుజురాబాద్ పట్టణంలోని డివిజన్ల వారీగా సేకరించిన చెత్త డంప్ యార్డులో వేసేందుకు వివిధ ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. రహదారిని ఆనుకొని చెత్త వేయకుండా చూడాలని అన్నారు.

కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో జల కుమారి, ఎన్. హెచ్. ఏ. ఐ ప్రాజెక్టు డైరెక్టర్ భరద్వాజ్, తహసిల్దార్ నరేందర్ పాల్గొన్నారు.



# మంచుకొండల్లో మహా విలయం



న్యూఢిల్లీ,ఆగస్ట్27 నేపాల్‌లో సంభవించిన భారీ వరదలు తీవ్ర విధ్వంసాన్ని సృష్టించాయి. భారీ ప్రాణ, ఆస్తి నష్టాన్ని మిగిల్చాయి. భోటే కోషి, త్రిశూలి నదుల వెంట ఉన్న గ్రామాలు, పట్టణాలు వరద ప్రవాహానికి తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఇళ్లు, రహదారులు, వంతెనలు, విద్యుత్ ప్రాజెక్టులు వరద నీటిలో కొట్టుకుపోయాయి.ప్రకృతి విలయానికి ఇది సజీవ సాక్ష్యంగా నిలిచింది. గతంలో భారత్‌లో జరిగిన హిమానీ నదాలు ఉప్పొంగి న దానికి మించి అన్నట్లుగా ఈ విలయం ఉంది. ఊళ్లకు ఊళ్లే ధ్వంసం అయ్యాయి. కొండ ప్రాంతాలను కబళించి..కట్టడాలతో ప్రకృతిని దెబ్బతీసారు. దీంతో విలయం తీవ్రంగా ఉంది. ఊళ్లకు ఊళ్లు కొట్టుకు పోవడంతో ప్రజలు నీటి ప్రవాహంలో కొట్టుకు పోయారు. పర్యాటకులు కూడా కొట్టుకు పోయారు. ఎంతమంది ఎక్కడెక్కడ పోయారో లెక్కకట్టడం ఇప్పట్లో అయ్యే పనికాదు. ఇది మనకు హెచ్చరికలాంటిది. ప్రకృతి విలయాలకు పరిష్కారం కనుగొనడం లేదు. రెస్క్యూ ఆపరేషన్‌లో భాగంగా తీసిన ఏరియల్ వీడియోల్లో వరద విధ్వంసం భయానకంగా కనిపిస్తోంది. ఇళ్లు, మార్కెట్లతో కళకళలాడిన ప్రాంతాలు వరద తర్వాత బురద, శిథిలాలతో నిండిపోయాయి. కొన్ని చోట్ల గ్రామాలు ఉన్న ఆనవాళ్లు కూడా కనిపించని పరిస్థితి నెలకొంది. వరద ఉద్ధృతికి అనేక ప్రాంతాల్లో ఇళ్ల కింది అంతస్తులు పూర్తిగా బురదలో కూరుకు పోయాయి. రహదారులు, వంతెనలు కొట్టుకుపోవడంతో సహాయక బృందాలు ప్రభావిత ప్రాంతాలకు చేరుకోవడం కూడా కష్టంగా మారింది. హిమాలయ దేశం నేపాల్‌లో సంభవించిన మెరుపు వరదలు వందల కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపాయి. భోటే కోషి నది ఉప్పొంగడంతో అనేక జిల్లాలను వరద, బురద కలిసి ముంచెత్తింది. ఈ జలప్రళయానికి మంచుకొండల్లో భూకంపమే కారణమని తొలుత వార్తలు వచ్చాయి. అయితే, హిమనీ సరస్సు బద్దలవడం వల్లే ఈ విపత్తు సంభవించినట్లు తాజాగా అమెరికా జియాలాజికల్ సర్వే తాజాగా వెల్లడించింది. అంతర్జాతీయ రెడ్‌క్రాస్ ప్రతినిధి డేవిడ్ ఫిషర్ మాట్లాడుతూ.. మొత్తం గ్రామాలు, మార్కెట్ ప్రాంతాలు తుడిచిపెట్టుకుపోయాయని తెలిపారు. బుధవారం ఉదయం 8.37 గంటల సమయంలో టిబెట్‌లోని గోసాయిన్‌కుండ ప్రాంతంలో 4.4 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు తొలుత అమెరికా అధ్యయన సంస్థ అంచనా వేసింది. దాని ప్రభావంతో టిబెట్, నేపాల్ (సరిహద్దులోని పర్వత సమూహం నుంచి భారీ కొండ చరియ విరిగిపడినట్లు పేర్కొంది. అయితే, తాజాగా దీనిపై వివరణ ఇచ్చింది. కొండచరియలు విరిగిపడటం వల్లే ప్రకంపనలు సంభవించినట్లు తేలింది. హిమనీ సరస్సు బద్దలై భారీ మంచు చరియలు, రాళ్లు పడ్డాయి. దీంతో లిండే నది ఉప్పొంగి.. బోటే కోషి నదిలోకి వరద ఒక్కసారిగా దూసుకొచ్చిందని అమెరికా జియాలాజికల్ సర్వే స్పష్టం చేసింది. పర్వత ప్రాంతాల నుంచి భారీ పరిమాణంలో ఉన్న మంచు, రాళ్ల చరియలు విరిగిపడుతున్నట్లు శాటిలైట్ దృశ్యాల ద్వారా తెలిసిందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు, ఈ వరదలను జర్మన్ రీసర్చ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ విశ్లేషించింది. జల ప్రళయానికి దాదాపు 7 నిమిషాల ముందు 4.4 తీవ్రతతో ప్రకంపనలు సంభవించినట్లు తాము గుర్తించామని తెలిపింది. ఆ వెంటనే భీకర వరద నేపాల్ జిల్లాలను ముంచెత్తినట్లు పేర్కొంది.ఈ విపత్తులో ఇప్పటివరకు 157 మంది ప్రాణాలు కోల్పోయారు. వందల మంది గల్లంతయ్యారు. వీరిలో అత్యధికులు విదేశీయులే. భారత్ నుంచి 140 మందికి పైగా వరదల్లో కొట్టుకుపోయినట్లు తెలుస్తోంది. అటు టిబెట్ వైపు కూడా వరద తీవ్రత ఎక్కువగానే ఉంది. ఆ దేశంలో ముగ్గురు మరణించగా.. 553 మందికి పైగా గల్లంత య్యారు. హిమాలయ దేశం నేపాల్‌లో జలప్రళయం వెనుక సమాచార లోపం కూడా ఓ బలమైన కారణంగా కన్పిస్తోంది. మంచు చరియలు విరగడంతో టిబెట్ వైపు వరద సంభవించినట్లు చైనాకు ముందే తెలిసినా తమను హెచ్చరించలేదని నేపాల్ గగ్గోలు పెడుతోంది. ఇరు దేశాల మధ్య ఈ సమాచారమార్పిడికి అధికారిక ఒప్పందం లేకపోవడంతో నేపాల్‌ను బీజింగ్ ముందస్తుగా అప్రమత్తం చేయలేదనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే, చైనా విషయంలో ఇప్పుడు భారత్‌ను కూడా ఇలాంటి సమస్యే వేధిస్తోంది. బ్రహ్మపుత్ర నదిపై చైనా నిర్మిస్తోన్న భారీ డ్యామ్‌తో మన ఈశాన్య రాష్ట్రాలకు కూడా నేపాల్ లాంటి ముప్పు పొంచి ఉందని మరోసారి నిపుణులు హెచ్చరిస్తున్నారు. నేపాల్ కాలమానం ప్రకారం ఉదయం 8.15 గంటలకు టిబెట్‌లోని కెరుంగీ కౌంటీలో మెరుపు వరదలు సంభవించాయి. ఈ ఘటన జరిగిన దాదాపు 45 నిమిషాల తర్వాత నేపాల్‌కు వరదల విషయం తెలిసిందే. అంత సమయం ఉన్నా కూడా చైనా అధికారులు నేపాల్‌ను అప్రమత్తం చేయలేదట. కెరుంగీ నుంచి భారీగా వరదల నేపాల్ దిశగా పోటెత్తినట్లు కొంతమంది స్థానికుల నుంచి చివరకు విపత్తు నిర్వహణ అధికారులకు సమాచారం వచ్చింది. దీంతో వీరు హుటాహుటిన చర్యలు చేపట్టేందుకు సిద్ధమవుతుండగా.. అప్పటికే వరద నేపాల్ జిల్లాలను ముంచెత్తింది. మధ్యాహ్నం ఒంటిగంటకు చైనా నుంచి నేపాల్‌కు సమాచారం అందింది. టిబెట్ వైపు నదిలో కొండచరియలు విరిగి పడటంతో.. భోటేకోషీ, త్రిశూలి నదులకు ముప్పు ఏర్పడిందనేది దాని సారాంశం. టిబెట్‌లో వరదల గురించి బీజింగ్ ముందుగానే తెలుసుకున్నా.. ఆ విషయాన్ని చేరవేయకపోవడంతో పెను నష్టం వాటిల్లినట్లు నేపాల్ ఆరోపిస్తోంది. అయితే, ఈ విపత్తును చైనాను బాధ్యులను చేయలేమని, ఇరు దేశాల మధ్య ఆ ఒప్పందం లేదని నిపుణులు పేర్కొంటున్నారు.

## నేపాల్ విలయంతో భారత్‌కు హెచ్చరిక

- చైనా నిర్మిస్తున్న డ్యామ్‌తో భారత్‌కు ముప్పే
- బ్రహ్మపుత్రపై చైనా డ్యామ్ ప్రకృతి విలయానికి నాంది
- ఆందోళన వ్యక్తం చేస్తున్న నిపుణులు

న్యూఢిల్లీ,ఆగస్ట్27 నేపాల్ విలయం తరవాత ఇప్పుడు భారత్‌కూ ఇలాంటి ముప్పే పొంచి ఉందన్న హెచ్చరికలు వస్తున్నాయి. అయితే అది చైనా వల్లనే అని తెలుస్తోంది. బ్రహ్మపుత్రపై చైనా నిర్మిస్తున్న భారీ డ్యామే. బీజింగ్‌తో మనకు నదీజల వివాద పరిష్కార ఒప్పందాలు, యంత్రాంగం లేవు. బ్రహ్మపుత్రలో ప్రవాహ హెచ్చుతగ్గులు, వర్షపాతం వంటి సమాచారం ఇచ్చిపుచ్చుకోవడానికైతే ఒక అవగాహనా ఒప్పందం ఉంది. దాన్ని అయిదేళ్లకు ఒకసారి పునరుద్ధరించవచ్చు. ఒకవేళ డ్యామ్ నిర్మాణం తర్వాత చైనా దాన్ని పునరుద్ధరించకపోతే.. భారత్‌కు పెను సమస్యగా మారుతుంది. దీనికి తోడు ఈ నిర్మాణం చేపట్టే ప్రాంతంలో ప్రకృతి విపత్తులకూ ఆస్కారం ఎక్కువే. అందువల్ల భవిష్యత్తులో ఈ నదిలో టిబెట్ వైపు ఏదైనా విపత్తు సంభవిస్తే.. చైనా దాన్ని భారత్‌కు చేరవేయకపోతే ఈశాన్య రాష్ట్రాలు వరదల్లో మునిగే ప్రమాదం ఉంది. బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో యార్లంగ్ జాంగ్బో అంటారు. ఈ నదిపైనే చైనా ఏకంగా 167 బిలియన్ డాలర్ల అంచనా వ్యయంతో భారీ జలవిద్యుత్తు ప్రాజెక్ట్ నిర్మిస్తోంది. ఇందుకోసం డ్యామ్ నిర్మాణం చేపడుతోంది. చైనా గతంలో నిర్మించిన ప్రపంచంలో అతిపెద్దదైన త్రీగోర్జెస్ డ్యామ్‌కన్నా ఇది మూడురెట్లు భారీది. బ్రహ్మపుత్ర నది 'గ్రేట్ బెండ్'గా పిలిచే భారీ వంపు ప్రాంతంలో నీరు రెండువేల మీటర్ల దిగువకు ప్రవహిస్తుంది. స్వల్పదూరంలో పైనుంచి పడటంవల్ల అక్కడ జల విద్యుత్తు ఉత్పత్తి ఎక్కువగా చేయొచ్చు. ఏటా 60వేల మెగావాట్ల విద్యుత్‌ను ఇది ఉత్పత్తి చేయగలదని చైనా చెబుతోంది.

## డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపుల్లో అవకతవకలు

- బిజెపి ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రం.



మంచిర్యాల జిల్లా/ మందమర్రి, ఆగస్టు 27/ అక్షరం న్యూస్ –:
నిరుపేదలకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల అవకతవకలు జరిగాయని వాటిని సవరించి అర్హులైన నిరుపేదలకు అందజేయాలని కోరుతూ గురువారం బిజెపి ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో పారదర్శక లోపించిందని ఇంట్లో ఉన్నవారికి ఇండ్లు వచ్చాయని వారు తెలిపారు. గత నాలుగు సంవత్సరాల క్రితం నిర్మించినప్పటికీ నిరుపయోగంగా ఉండడంతో కిటికీలు దర్వాజాలు పాడైపోయాయని కరెంట్ సౌకర్యం కూడా లేదని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం తరఫున లబ్ధిదారులకు 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని వారు కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సప్పిడి నరేష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుర్గం అశోక్ సీనియర్ నాయకులు డివి దీక్షితులు, సంజీవరావు, జనార్ధన్, రొడ్డ మోహన్, శనిగారపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందుతున్న అధికారికి వీడ్కోలు




మంచిర్యాల జిల్లా/ మందమర్రి, ఆగస్టు 27/ అక్షరం న్యూస్ –:
?జి.ఎం ఈ అండ్ ఎం కార్పొరేట్ సోమయాజులు వి.రామమూర్తి ఆగస్టు 31 న పదవీ విరమణ పొందనున్న సందర్భంగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో గురువారం వారికి ఘన వీడ్కోలు సభ నిర్వహించారు.?మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొని, సోమయాజులు వి. రామమూర్తి సంస్థకు అందించిన సుదీర్ఘ సేవలను కొనియాడారు. అనంతరం వారిని శాలువాతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు.?ఈ సందర్భంగా ఏరియా జీ.ఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ అభివృద్ధిలో మరియు సిహెచ్‌పిల పనితీరు మెరుగుపరచడంలో సోమయాజులు వి. రామమూర్తి అందించిన సేవలు ఎంతో అభినందనీయమన్నారు. సుదీర్ఘ కాలం పాటు ఎలాంటి మచ్చ లేకుండా, పూర్తి నిబద్ధతతో పనిచేసి సంస్థ ప్రగతికి ఆయన విశేష తోడ్పాటు అందించారని అభినందించారు. ?ఈ వీడ్కోలు సమావేశంలో ఎస్.ఓ.టూ.జి.ఎం జి.ఎల్. ప్రసాద్, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి జా, ఏ.జి.ఎం ఆర్.వి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, కేకే ఏజెంట్ ఖాదిర్, కేకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ రాంబాబు, కేకే ఓసి ప్రాజెక్ట్ ఇంజనీర్ వంశీధర్, డి.జి.ఎం కిరణ్ కుమార్, ఆర్కే పి, సి హెచ్ పి,
ఏస్ ఈ, చంద్రమౌళి, ఎస్.ఈ ఈ అండ్ ఎం నరేష్ తదితర అధికారులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వాలయాల వద్దా కరెంటు స్థంబాలు ఏర్పార్చిన సర్పంచ్ అశోక్ పటేల్



మద్నూర్ / ఆగస్టు 27 ( అక్షరం న్యూస్ – కామారెడ్డి )
మద్నూర్ మండలం మెనూర్ గ్రామ సర్పంచ్ అశోక్ పటేల్ గుట్టపైన ఉ న్న ట ు వ ం ట ి ద్ద?వాలయాలపై కరెంటు స్థంబాలు ఏర్పర్చి అందరి మన్నలను పొందటం జరుగుతుంది. గ్రామ సమీపంలో ఉన్నటువంటి, లింగాయత్, పద్మశాలి, తెనుగోలు, కుర్మా, గౌడ్, సర్వజానిక్ దేవాదాయ స్థలాల వద్దా నూతన కరెంటు స్థంబాలు పెట్టి గ్రామ సర్వజానిక్ వారికి గ్రామ పంచాయతీ సేవాలు అందించడం జరుగుతుంది. రమేష్ (విద్యుత్ శాఖ – ఏ. ఈ ) కరెంటు శాఖ వారి సహాకారం తో లైన్ మెన్ శ్రీశైలం రెండు రోజుల నుండి సుమారు 6 దేవాలయాల వద్దా కరెంటు సరఫరా కొరకు ఒక 15 కేజీల ట్రాన్స్‌ఫర్ తో పాటు కరెంటు స్థంబాలు పెట్టడం జరుగుతుంది. సర్పంచ్ ఆధ్వర్యంలో కరెంటు స్థంబాలు బిగించడం తో ఆయా వర్గాల వారు సర్పంచ్ యొక్క కార్యాచరణ కు హర్షం వ్యక్తం చేయడం జరుగుతుంది. స్వయంగా సర్పంచ్ దగ్గరగా ఉండి కరెంటు స్థంబాలు ఎవరికి ఇబ్బంది కలుగకుండా విద్యుత్ శాఖ అధికారుల ద్వారా పనులు చేపట్టడం జరుగుతుంది. సర్పంచ్ అశోక్ పటేల్ మాట్లాడుతూ ఇక్కడ ఉన్నటువంటి దేవాడయాలకు కరెంటు లైన్ లేకపోవడం తో గ్రామస్తుల యొక్క కోరిక మేరకు జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు దృష్టికి తీసుకోవెల్లి నూతన కరెంటు స్థంబాలు పెట్టడం జరిగిందని తెలిపారు. గ్రామస్తులు మాట్లాడుతూ గత 15 ఏళ్ళ నుండి ఉన్నటువంటి సమస్యను కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సర్పంచ్ అశోక్ పటేల్ సహకారం తో కరెంటు సదుపాయం కలుగటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గత 10 సంవత్సరాల బి ఆర్.ఎస్. పాలన లో పనులు కాలేదని తెలిపారు. జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు కు, సర్పంచ్ అశోక్ పటేల్, విద్యుత్ శాఖ అధికారి రమేష్ ( ఏ. ఈ ) , లైన్ మెన్ శ్రీశైలం కు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు.



# కొత్త గ్లోబల్ ప్లాట్‌ఫామ్‌గా డ్రీమ్11




డ్రీమ్11 కొత్త దారిలోకి అడుగుపెట్టింది. రియల్ మనీ గేమింగ్, నగదు బహుమతులతో కూడిన ఫాంటసీ స్పోర్ట్స్ కాంటెస్టులను ఆపేసిన ఏడాది తర్వాత, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా స్పోర్ట్స్ అభిమానులను కలిపే ప్లాట్‌ఫామ్‌గా మారిందని పీటీఐ వెల్లడించింది. ఇకపై డ్రీమ్11లో ప్రైజ్ మనీ ఉండదు. స్పోర్ట్స్ కంటెంట్, లైవ్ స్ట్రీమింగ్, స్కోర్లు, స్టాట్స్, కమ్యూనిటీ ఫీచర్లు, స్పోర్ట్స్ అనుభవాలు, సోషల్ కాంటెస్టులపై సంస్థ దృష్టి పెట్టనుంది. గురువారం డ్రీమ్11 ఈ మార్పును ప్రకటించింది. ఇంతకాలం ఫాంటసీ స్పోర్ట్స్‌పై ప్రధానంగా దృష్టి పెట్టిన ప్లాట్‌ఫామ్, ఇప్పుడు గ్లోబల్ స్పోర్ట్స్ ఎంగేజ్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌గా మారింది.

కొత్త ప్లాట్‌ఫామ్‌లో ఏఐకి ప్రధాన పాత్ర ఉండనుంది. యూజర్లు ఇష్టపడే స్పోర్ట్స్, లీగ్‌లు, టీమ్‌లు, ప్లేయర్ల ఆధారంగా వారికి నచ్చే కంటెంట్, అనుభవాలను వ్యక్తిగతంగా అందించనుంది. ప్రపంచవ్యాప్తంగా స్పోర్ట్స్ అభిమానులను ఒక కమ్యూనిటీగా కలపడం ద్వారా 'మేక్ స్పోర్ట్స్ బెటర్' అనే తమ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లాలని డ్రీమ్11 చెబుతోంది. కొత్త డ్రీమ్11లో ఒక్క క్రికెట్‌కే పరిమితం కాకుండా పలు రకాల స్పోర్ట్స్ అందుబాటులో ఉంటాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులను దృష్టిలో పెట్టుకుని ప్లాట్‌ఫామ్‌ను రూపొందిస్తున్నారు. యూజర్లు లైవ్ మ్యాచ్‌లు చూడొచ్చు. గత వారాంతంలో జరిగిన రేస్‌ను ఫాలో అవ్వొచ్చు. స్టాటిస్టిక్స్, కామెంటరీ చూడొచ్చు. స్పోర్ట్స్‌కు సంబంధించిన ప్రత్యేక అనుభవాలను బుక్ చేసుకోవచ్చు. స్నేహితులు, ఇతర స్పోర్ట్స్ అభిమానులతో కలిసి సోషల్ కాంటెస్టుల్లో పాల్గొనొచ్చు. డ్రీమ్11 సీఈఓ వైభవ్ కోకల్ మాట్లాడుతూ, తమ 30 కోట్ల మంది యూజర్లతో పనిచేసిన అనుభవం ద్వారా స్పోర్ట్స్ అభిమానులు కేవలం ఆటను మాత్రమే కోరుకోవడం లేదని చెప్పారు. వాళ్లు ఒక కమ్యూనిటీలో భాగంగా ఉండాలని కూడా కోరుకుంటున్నారని తెలిపారు. "దేశంలోని అత్యుత్తమ టెక్ టాలెంట్ మద్దతుతో, ఇండియాలో తయారై ప్రపంచం కోసం రూపొందించిన ఏఐ-ఫస్ట్ స్పోర్ట్స్ ఎంగేజ్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌ను ఇప్పుడు నిర్మిస్తున్నాం" అని ఆయన చెప్పారు. గత ఏడాది ఆగస్టులో పార్లమెంట్ 'ప్రామోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్, 2025'ను ఆమోదించిన తర్వాత డ్రీమ్11 తన రియల్ మనీ గేమింగ్ కార్యకలాపాలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఆ తర్వాత ప్లాట్‌ఫామ్‌లో డబ్బులు చెల్లించి ఆడే కాంటెస్టులన్నింటినీ ఆపేసింది. కొత్త చట్టానికి అనుగుణంగా ఉచితంగా ఆడే సోషల్ గేమింగ్ మోడల్‌కు మారింది. మొత్తంగా చూస్తే, డ్రీమ్11 ఇకపై డబ్బులు గెలుచుకునే ఫాంటసీ స్పోర్ట్స్ యాప్‌గా కాకుండా, లైవ్ స్పోర్ట్స్, కంటెంట్, స్టాట్స్, కమ్యూనిటీ, సోషల్ కాంటెస్టులు, స్పోర్ట్స్ అనుభవాలను ఒకే చోట అందించే గ్లోబల్ ప్లాట్‌ఫామ్‌గా తన కొత్త ప్రయాణాన్ని కొనసాగించనుంది.



## రణబాలి రిలీజ్ అక్టోబర్16కు మార్పు

రౌడీ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా మూవీ 'రణబాలి' పై కీలక అప్డేట్ వచ్చింది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన సాంగ్, గ్లింప్స్ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని క్రియేట్ చేశాయి. భారీ యాక్షన్, పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్‌తో తెరకెక్కు తున్న ఈ చిత్రానికి రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వం వహిస్తున్నారు. ముందుగా ఈ సినిమాను సెప్టెంబర్ 11 ప్రేక్షకుల ముందుకు తీసుకురా వాలని మేకర్స్ ప్లాన్ చేశారు. అయితే కొన్ని కారణాలతో విడుదలను వాయిదా వేశారు. తాజాగా 'రణబాలి' కొత్త రిలీజ్ డేట్‌ను చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. అక్టోబర్ 16న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు వెల్లడించింది. ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ పవర్‌ఫుల్ లుక్‌తో కూడిన కొత్త పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. పోస్టర్‌లో కనిపిస్తున్న ఇంటెన్స్ లుక్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది. కొత్త రిలీజ్ డేట్ ప్రకారం దసరా సీజన్‌కు దగ్గరగా 'రణబాలి' ప్రేక్షకుల ముందుకు రానుంది. పండుగ సెలవులు, భారీ స్టార్ ఇమేజ్ ఉన్న హీరో సినిమా కావడంతో బాక్సాఫీస్ వద్ద మంచి ఓపెనింగ్స్‌పై మేకర్స్ భారీ ఆశలు పెట్టుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఇదే తేదీకి సూపర్‌స్టార్ రజినీకాంత్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'జైలర్ 2' కూడా ప్రేక్షకుల ముందుకు రానుండటంతో ఆసక్తికరమైన బాక్సాఫీస్ క్లాష్‌కు తెరలేచింది. ఒకవైపు విజయ్ దేవరకొండకు తెలుగు రాష్ట్రాలతో పాటు నార్త్ ఇండియా, ఇతర భాషల్లోనూ మంచి మార్కెట్ ఉంది. మరోవైపు రజినీకాంత్‌కు దేశవ్యాప్తంగా భారీ ఫ్యాన్ బేస్ ఉండటంతో ఈ రెండు సినిమాల పోటీపై ఇప్పటి నుంచే చర్చ మొదలైంది. 'రణబాలి'ని సాధారణ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా కాకుండా భారీ పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. 19వ శతాబ్దం నేపథ్యంలో కథ సాగుతుంది. ముఖ్యంగా బ్రిటిష్ పాలన కొనసాగుతున్న సమయంలో 1854 నుంచి 1878 మధ్య జరిగిన చారిత్రక పరిణామాలను ఆధారంగా చేసుకుని ఈ కథను రూపొందిస్తున్నట్లు మేకర్స్ ఇప్పటికే వెల్లడించారు. విజయ్ దేవరకొండ ఈ సినిమాలో ఇంతకుముందెన్నడూ చూడని విధమైన పాత్రలో కనిపించనున్నారని టాక్. పీరియాడిక్ ప్రపంచం, భారీ యాక్షన్ సన్నివేశాలు, అప్పటి కాలానికి సంబంధించిన సెట్స్, విజువల్స్ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని తెలుస్తోంది.

## మరోమారు సుక్కుతో రామ్‌చరణ్ జోడీ

**రంగస్థలంను మించి ఉంటుందంటూ ప్రచారం**



టాలీవుడ్ నుంచి రాబోతున్న అత్యంత క్రేజీ ప్రాజెక్టుల్లో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, స్టార్ దర్శకుడు సుకుమార్ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న సినిమా కూడా ఒకటి. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'రంగస్థలం' టాలీవుడ్‌లో ఎంతటి సంచలన విజయాన్ని నమోదు చేసిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పుడు ఈ హిట్ కాంబినేషన్ మరోసారి జతకట్టబోతుండటంతో అభిమానుల్లో అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. రామ్ చరణ్ ఇటీవల 'పెద్ది'తో భారీ విజయాన్ని అందుకోగా, మరోవైపు సుకుమార్ 'పుష్ప 2'తో పాన్ ఇండియా స్థాయిలో సంచలనాత్మక విజయాన్ని నమోదు చేశారు. తమ తమ కెరీర్‌లో భారీ విజయాల తర్వాత ఈ ఇద్దరూ మరోసారి కలిసి పనిచేయబోతుండటం ఈ ప్రాజెక్ట్‌పై మరింత హైప్‌ను పెంచుతోంది. అంతేకాదు, 'రంగస్థలం' వంటి ఐకానిక్ సినిమాను అందించిన కాంబినేషన్ కావడంతో ఈసారి ఎలాంటి కథతో ప్రేక్షకుల ముందుకు వస్తారనే ఆసక్తి అందరిలోనూ నెలకొంది. సుకుమార్ మార్క్ కథనం, రామ్ చరణ్ ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్ మరోసారి కలిస్తే బాక్సాఫీస్ వద్ద మరో భారీ సంచలనం నమోదవుతుందని అభిమానులు ఇప్పటికే అంచనా వేస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌పై నిర్మాత రవి శంకర్ చేసిన తాజా వ్యాఖ్యలు ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ కాంబినేషన్‌పై అభిమానులు ఎంతటి అంచనాలు పెట్టుకున్నా, వాటిని మించే స్థాయిలో సినిమా ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేసినట్లు సమాచారం. సినిమా టైటిల్, కథాంశం, ఇతర నటీనటులు, టెక్నికల్ టీమ్‌కు సంబంధించిన వివరాలు ఎప్పుడు బయటకు వస్తాయన్నది ఆసక్తికరంగా మారింది. అధికారిక ప్రకటన వచ్చిన తర్వాత ఈ ప్రాజెక్ట్‌పై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. తాజా టాక్ ప్రకారం, ఈ భారీ ప్రాజెక్ట్ షూటింగ్ ఈ ఏడాది నవంబర్ నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉందని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రస్తుతం రామ్ చరణ్, సుకుమార్ ఇద్దరూ తమ తమ ప్రాజెక్టులతో బిజీగా ఉన్న నేపథ్యంలో, ఈ సినిమా షూటింగ్ షెడ్యూల్ ఎలా ఉండబోతుందనేది కూడా ఆసక్తికరంగా మారింది.

## ఐసీసీపై మండిపడ్డ స్టీవ్ వా



వాస్తవానికి దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాలు సంయుక్తంగా ఆతిథ్యమివ్వ నున్న ఈ 50 ఓవర్ల మెగా ఈవెంట్‌లో 14 జట్లు తలపడాల్సి ఉంది. అయితే ఐసీసీ తీసుకున్న తాజా నిర్ణయంతో ప్రధాన టోర్నీలో కేవలం 12 జట్లే ఆడనున్నాయి. కొత్త ఫార్మాట్ ప్రకారం.. 12, 13, 14వ ర్యాంకుల్లో ఉన్న జట్లు ముందుగా క్వాలిఫైయింగ్ రౌండ్‌లో తలపడతాయి. అందులో నుంచి విజేతగా నిలిచిన ఒక్క జట్టు మాత్రమే మిగతా 12 ప్రధాన జట్లతో కలుస్తుంది. ఆ తర్వాత మొత్తం 12 జట్లను చెరో ఆరు జట్లతో రెండు గ్రూపులుగా విభజించి ప్రధాన టోర్నీని నిర్వహిస్తారు. వాస్తవానికి దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాలు సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న ఈ 50 ఓవర్ల మెగా ఈవెంట్‌లో 14 జట్లు తలపడాల్సి ఉంది. అయితే ఐసీసీ తీసుకున్న తాజా నిర్ణయంతో ప్రధాన టోర్నీలో కేవలం 12 జట్లే ఆడనున్నాయి. కొత్త ఫార్మాట్ ప్రకారం.. 12, 13, 14వ ర్యాంకుల్లో ఉన్న జట్లు ముందుగా క్వాలిఫైయింగ్ రౌండ్‌లో తలపడతాయి. అందులో నుంచి విజేతగా నిలిచిన ఒక్క జట్టు మాత్రమే మిగతా 12 ప్రధాన జట్లతో కలుస్తుంది. ఆ తర్వాత మొత్తం 12 జట్లను చెరో ఆరు జట్లతో రెండు గ్రూపులుగా విభజించి ప్రధాన టోర్నీని నిర్వహిస్తారు. ఐసీసీ తీసుకున్న ఈ ఫార్మాట్ మార్పు నిర్ణయంపై ఇప్పటికే అసోసియేట్ దేశాలైన స్కాట్లాండ్, నెదర్లాండ్స్ క్రికెట్ బోర్డులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఆగస్టులో ఈ రెండు బోర్డులు సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేస్తూ.. ఐసీసీ నిర్ణయం అసోసియేట్ దేశాల క్రికెట్‌కు పెద్ద ఎదురుదెబ్బ అని, ఇటీవల కాలంలో ఆటను విస్తరించడానికి సాధించిన పురోగతిని దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశాయి. "టోర్నమెంట్ ప్రారంభానికి 18 నెలల కంటే తక్కువ సమయం ఉన్న తరుణంలో, పురుషుల 50 ఓవర్ల ప్రపంచకప్ క్వాలిఫికేషన్ ప్రక్రియ, టోర్నమెంట్ ఫార్మాట్‌లో ఐసీసీ భారీ మార్పులు చేయడం తీవ్ర నిరాశ కలిగించింది. క్రికెట్ తన పరిధిని విస్తరించుకోవాలని, కొత్త ప్రేక్షకులను ఆకర్షించాలని చూస్తున్న తరుణంలో.. ఎదుగుతున్న చిన్న దేశాలకు అవకాశాలు తగ్గించడం అంతర్జాతీయ క్రీడా ప్రపంచానికి చాలా తప్పుడు సంకేతాన్ని పంపుతుంది" అని ఆ ప్రకటనలో పేర్కొన్నాయి.

## అఫ్గాన్‌తో టి20 సిరీస్‌కు అభిషేక్ శర్మపై వేటు?

భారత పురుషుల క్రికెట్ జట్టు సెప్టెంబర్ 2026లో అఫ్గానిస్తాన్‌తో మూడు మ్యాచ్‌ల టీ20 అంతర్జాతీయ సిరీస్‌లో తలపడనుంది. ఈ సిరీస్ కోసం అఫ్గానిస్తాన్ క్రికెట్ బోర్డు 15 మంది సభ్యులతో కూడిన తమ బలమైన జట్టును అధికారికంగా ప్రకటించింది. ఇందులో స్టార్ ఫాస్ట్ బౌలర్ నవీన్ ఉల్ హక్ దాదాపు రెండేళ్ల విరామం తర్వాత తిరిగి జట్టులోకి రావడం విశేషం. నవీన్ చివరిసారిగా డిసెంబర్ 2024లో అఫ్గానిస్తాన్ తరఫున అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. కాగా, భారత క్రికెట్ నియంత్రణ మండలి వచ్చే నెలలో జరగనున్న ఈ సిరీస్ కోసం భారత జట్టును త్వరలోనే ప్రకటించనుంది. ఈ మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఢిల్లీలోని ప్రసిద్ధ అరుణ్ జైట్లీ స్టేడియంలో సెప్టెంబర్ 13, 15 మరియు 17 తేదీల్లో జరగనుంది. అంతర్జాతీయ స్థాయిలో ఎంతో ప్రమాదకరమైన జట్లను సైతం ఓడించే సత్తా ఉన్న అఫ్గానిస్తాన్‌ను టీమిండియా ఏమాత్రం తేలికగా తీసుకునే పరిస్థితి లేదు. మరోవైపు, ఈ సిరీస్ భారత ఆటగాళ్లకు రాబోయే ఏషియన్ గేమ్స్ 2026 సన్నాహకాల కోసం అత్యంత కీలకమైన వేదికగా ఉపయోగపడనుంది. భారత్ గత జూలైలో జింబాబ్వేతో జరిగిన టీ20 సిరీస్‌లో హరారే స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జరిగిన మూడు మ్యాచ్‌లను క్లీన్ స్వీప్ చేసింది. అయితే అంతకుముందు ఐర్లాండ్, ఇంగ్లండ్‌లతో ఆడిన టీ20 సిరీస్‌లలో భారత్ ఒక్క మ్యాచ్ కూడా గెలవలేక తీవ్రంగా నిరాశపరిచింది. దీంతో సెలెక్టర్లు అఫ్గానిస్తాన్‌తో పోరు కోసం పటిష్టమైన సమతూకంతో కూడిన జట్టును ఎంపిక చేయాలని భావిస్తున్నారు. గతంలో ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని అందుకున్న విధ్వంసకర బ్యాటర్ అభిషేక్ శర్మ ఇటీవలి కాలంలో తీవ్ర ఫామ్‌లేమితో ఇబ్బంది పడుతున్నాడు. జింబాబ్వే పర్యటనతో పాటు, ఇంగ్లండ్‌తో జరిగిన సిరీస్‌లోనూ బ్యాట్‌తో రాణించడంలో విఫలమయ్యాడు. దీంతో అఫ్గానిస్తాన్ సిరీస్ నుంచి అతడిని తప్పించినా ఆశ్చర్యపోనక్కర్లేదని తెలుస్తోంది. అభిషేక్ శర్మ స్థానంలో కేరళకు చెందిన స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ తిరిగి జట్టులోకి వచ్చే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026లో 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' అవార్డు గెలుచుకున్న శాంసన్‌ను జింబాబ్వే సిరీస్‌కు ఎంపిక చేయకపోవడంపై అప్పట్లో తీవ్ర విమర్శలు వచ్చాయి. తాజా సిరీస్‌తో అతను మళ్లీ మెయిన్ స్క్వాడ్‌లోకి రావడం ఖాయంగా కనిపిస్తోంది. భారత్ తరఫున టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన స్టార్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ ఈ సిరీస్‌కు పునరాగమనం చేయడం ఖాయం. అయితే సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్‌ను సెలెక్టర్లు పరిగణనలోకి తీసుకుంటారా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. నవంబర్ 2022 తర్వాత భువనేశ్వర్ భారత్ తరఫున మళ్లీ మ్యాచ్ ఆడలేదు. యితే ఐపీఎల్ 2026లో ఆర్సీబీ తరఫున అద్భుత స్వింగ్ బౌలింగ్‌తో మెరిసిన భువీ, ప్రస్తుతం యూపీ టీ20 లీగ్‌లోనూ నిలకడగా వికెట్లు తీస్తూ వార్తల్లో నిలుస్తున్నాడు. దీంతో అతడిని తిరిగి జాతీయ జట్టులోకి తీసుకోవాలనే డిమాండ్ క్రమంగా పెరుగుతోంది. త్వరలోనే బీసీసీఐ పూర్తి జట్టు వివరాలను ప్రకటించే అవకాశం ఉంది.

## సినిమా విజయం చిత్ర పరిశ్రమలో అందరిది

**ఇరుడముడికి చిరంజీవి ప్రత్యేక అభినందనలు**

ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి ఘన విజయాన్ని సొంతం చేసుకుంది 'ఇరుముడి'. రవితేజ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమాపై ఇప్పటికే పలువురు ప్రముఖులు ప్రశంసలు కురిపించగా.. తాజాగా అగ్ర కథానాయకుడు చిరంజీవి ఈ హిట్ సినిమాపై రివ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన పెట్టిన క్యాప్షన్ ప్రస్తుతం అందరినీ ఆకట్టుకుంటోంది. ఒక సినిమా విజయం సాధిస్తే పరిశ్రమలో అందరికీ పండగే అని చెప్పిన చిరు.. 'ఈ పరిశ్రమ అందరిది.. ఏ కొందరిదో కాదు. మనం బతకాలి.. ఇతరులనూ బతికించాలి' అని పేర్కొన్నారు. ఇక 'ఇరుముడి' చిత్రబృందానికి చిరంజీవి శుభాకాంక్షలు తెలిపారు. నాకెంతో ఇష్టమైన సోదరుడు రవితేజకు అభినందనలు. సినిమాను మొదటి నుంచి చివరి వరకు పూర్తిగా ఆస్వాదించా. రవితేజ అద్భుతంగా నటించాడు. ఈ సినిమా బాధ్యతను దర్శకుడు శివ నిర్వాణ తన భుజాలపై వేసుకుని గొప్పగా తీర్చిదిద్దారు. సున్నితమైన భావోద్వేగాన్ని ఆవిష్కరించిన తీరు బాగుంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609